1. According to the Union Budget estimates for the financial year 2024-25, the estimated expenditure on education and health sectors respectively in lakh crores of rupees (approximately) :

(1) 1.16 and 0.79 (2) 1.26 and 0.89 (3) 1.36 and 0.99 (4) 1.06 and 0.69

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ అంచనాల ప్రకారం, విద్య మరియు వైద్య రంగానికి సంబంధించిన వ్యయ అంచనాలు వరుసగా లక్షల కోట్ల రూపాయలలో (సుమారుగా) :

(1) 1.16 మరియు 0.79 (2) 1.26 మరియు 0.89 (3) 1.36 మరియు 0.99 (4) 1.06 మరియు 0.69

2. As per the interim Union Budget 2024-25, the fiscal deficit of the union government (provisional actuals) as percent of gross domestic product in the financial year 2023-24 was around :

(1) 5.3 percent (2) 5.6 percent (3) 5.9 percent (4) 5.0 percent

2024-25 మధ్యంతర కేంద్ర బడ్జెట్ (తాత్కాలిక వాస్తవాలు) ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం యొక్క ద్రవ్య లోటు (fiscal deficit) స్థూల దేశీయోత్పత్తిలో సుమారు ఎంత శాతంగా ఉంది ?

(1) 5.3 శాతం (2) 5.6 శాతం (3) 5.9 శాతం (4) 5.0 శాతం

3. Consider the following :

**Assertion A :** The per capita income (at current prices) of India in 2022-23 (provisional advance estimate/ first advance estimate) was more than 1.70 Lakh rupees.

**Reason R :** The per capita income growth rate (at current prices) of India in 2020-21 (first revised estimate) was around 6%.

Choose the correct answer :

(1) **A** and **R** are true. **R** is not the correct reason for **A**.
(2) **A** is true but **R** is false.
(3) **A** is false but **R** is true.
(4) **A** and **R** are true. **R** is the correct reason for **A**.

క్రింది వాటిని పరిగణింపుము :

**ప్రతిపాదన A :** 2022-23 (తాత్కాలిక ముందస్తు అంచనా/మొదటి ముందస్తు అంచనా)లో ప్రస్తుత ధరలలో భారతదేశ తలసరి ఆదాయం 1.70 లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉంది.

**కారణం R :** 2020-21 (మొదటి సవరించిన అంచనా)లో భారతదేశ తలసరి ఆదాయ వృద్ధి రేటు (ప్రస్తుత ధరలలో) సుమారుగా 6% గా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం కాదు.
(2) **A** ఒప్పు కాని **R** తప్పు.
(3) **A** తప్పు కాని **R** ఒప్పు.
(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం.

4. Which of the following is equal to disposable income ?

(1) Personal consumption + personal saving
(2) Personal income less indirect taxes
(3) Personal income + direct taxes
(4) Personal income + consumption

క్రింది వాటిలో ఏది వ్యయార్హ ఆదాయానికి సమానం ?

(1) వ్యక్తిగత వినియోగం + వ్యక్తిగత పొదుపు
(2) వ్యక్తిగత ఆదాయం నుండి పరోక్ష పన్నులు తీసివేయగా మిగిలేది
(3) వ్యక్తిగత ఆదాయం + ప్రత్యక్ష పన్నులు
(4) వ్యక్తిగత ఆదాయం + వినియోగం

5. As per the Union Budget 2024-25, arrange in descending order the following sources of revenue of the Government of India for the financial year 2024-25 :

A. Income tax
B. Corporation tax
C. Borrowing and other liabilities
D. Union excise duties

Choose the **correct** answer :

(1) B, A, D, C (2) C, B, A, D (3) C, A, B, D (4) A, B, C, D

2024-25 కేంద్ర బడ్జెట్ ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వ క్రింది రాబడి మార్గాలను అవరోహణ క్రమంలో అమర్చుము :

A. ఆదాయం పన్ను
B. కార్పోరేషన్ పన్ను
C. ఋణం మరియు ఇతర అప్పులు
D. కేంద్ర ఎక్సైజ్ పన్నులు

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, D, C (2) C, B, A, D (3) C, A, B, D (4) A, B, C, D

6. What is the percentage share of greenhouse gas emissions of India's steel sector in India's total greenhouse gas emissions as stated in Economic Survey 2023-24 ?

(1) 12 percent (2) 14 percent (3) 16 percent (4) 10 percent

2023-24 ఆర్థిక సర్వేలో పేర్కొన్న ప్రకారం, భారతదేశంలోని మొత్తం హరిత గృహ వాయువుల (greenhouse gases) విడుదలలో, భారతదేశంలోని ఉక్కు (steel) రంగం నుండి విడుదలయ్యే హరిత గృహ వాయువుల వాటా ఎంత ?

(1) 12 శాతం (2) 14 శాతం (3) 16 శాతం (4) 10 శాతం

7. Arrange the following sub-categories of fossil fuel in ascending order on the basis of their installed power generation capacity in India, as on 31.05.2023 :

A. Coal B. Lignite C. Gas D. Diesel

Choose the **correct** answer :

(1) A, B, C, D (2) D, B, C, A (3) B, A, D, C (4) C, B, A, D

కింది శిలాజ ఇంధన ఉప-రకాలను, భారతదేశంలో 31.05.2023 నాటికి, వాటి స్థాపిత ఇంధన ఉత్పత్తి సామర్థ్యం ఆధారంగా ఆరోహణ క్రమంలో అమర్చుము.

A. బొగ్గు B. లిగ్నైట్ C. గ్యాస్ D. డీజిల్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C, D (2) D, B, C, A (3) B, A, D, C (4) C, B, A, D

8. Which of the following statements about active companies in India (as stated in Economic Survey 2023-24) are **correct** ?

A. About 16.91 lakh active companies exist in India as of 31 March 2024.
B. The services sector has the highest number of active companies.
C. Within the services sector, business services have the highest number of active companies.
D. About 1.85 lakh new companies were registered in the financial year 2023-24.

Choose the **correct** answer :

(1) B, C and D only
(2) A and D only
(3) A, B and C only
(4) A, B, C and D

ఆర్థిక సర్వే 2023-24 లో పేర్కొన్న ప్రకారం, భారతదేశంలో క్రియాశీల కంపెనీలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. 2024 మార్చి 31 నాటికి భారతదేశంలో సుమారుగా 16.91 లక్షల క్రియాశీల కంపెనీలు ఉన్నాయి.
B. సేవా రంగానికి సంబంధించి అత్యధిక సంఖ్యలో (highest) క్రియాశీల కంపెనీలున్నాయి.
C. సేవా రంగంలోని క్రియాశీల కంపెనీలలో, వ్యాపార సేవలకు సంబంధించి అత్యధిక సంఖ్యలో క్రియాశీల కంపెనీలు ఉన్నాయి.
D. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సుమారుగా 1.85 లక్షల నూతన కంపెనీలు నమోదయ్యాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B, C మరియు D

9. What is the approximate percentage share of the services sector in total size of Indian economy (provisional estimates and as stated in Economic Survey 2023-24) in the financial year 2023-24 ?

(1) 52 percent (2) 55 percent (3) 58 percent (4) 50 percent

2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ మొత్తం పరిమాణంలో సేవా రంగం యొక్క వాటా సుమారుగా (తాత్కాలిక అంచనాలు మరియు 2023-24 ఆర్థిక సర్వేలో పేర్కొన్న ప్రకారం) ఎంత ?

(1) 52 శాతం (2) 55 శాతం (3) 58 శాతం (4) 50 శాతం

10. Consider the following :

**Assertion A :** The infant mortality rate (IMR) in India has declined from 40.7 in 2015-16 to 30 by 2019-21.

**Reason R :** As per National Family Health Survey-5, the total fertility rate in India in 2019-21 was 2.

Choose the **correct** answer :

(1) **A** is true and **R** is true. But **R** is not the correct reason for **A**.

(2) **A** is true but **R** is false.

(3) **A** is false but **R** is true.

(4) **A** is true and **R** is true. **R** is the correct reason for **A**.

క్రింది వాటిని పరిగణించుము :

**ప్రతిపాదన A :** భారతదేశంలో శిశు మరణాల రేటు (IMR) 2015-16 లో 40.7 నుండి 2019-21 నాటికి 30 కి తగ్గింది.

**కారణం R :** జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు 2019-21 లో 2 గా ఉంది.

**సరియైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం కాదు.

(2) **A** ఒప్పు కాని **R** తప్పు.

(3) **A** తప్పు కాని **R** ఒప్పు.

(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం.

11. Consider the following concepts related to Indian population :

A. Unemployment rate is the percentage of persons unemployed among the population.

B. The percentage of employed persons in the population is called worker population ratio.

C. In India, the population between 15-64 years age group are considered as working age population.

Choose the **correct** statement/s :

(1) A and C only (2) B only (3) B and C only (4) A, B and C

భారతదేశ జనాభాకు సంబంధించిన క్రింది భావనలను పరిగణించుము :

A. జనాభాలో నిరుద్యోగులుగా ఉన్న వ్యక్తుల శాతాన్ని నిరుద్యోగితా రేటు అంటారు.

B. జనాభాలో ఉపాధి పొందిన వ్యక్తుల శాతాన్ని కార్మిక జనాభా నిష్పత్తి అని అంటారు.

C. భారతదేశంలో 15-64 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన జనాభాను పని చేసే వయస్సు జనాభాగా పరిగణిస్తారు.

**సరైన** వ్యాఖ్య(ల)ను ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే (2) B మాత్రమే (3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

12. Consider the following statements relating to Indian population/demography :

A. Crude death rate is the number of deaths in a country per one hundred population.

B. Under the Census Act 1951, the census operations are conducted once in ten years.

C. The ensuring decadal census of India will be the sixteenth in series.

Choose the **correct** statement/s :

(1) A and B only (2) A, B and C

(3) A and C only (4) C only

భారతదేశ జనాభాకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణించుము.

A. ముతక మరణాల రేటు అనేది దేశంలో 100 మంది జనాభాకు మరణాల సంఖ్య.

B. జనాభా లెక్కల (census) చట్టం 1951 ప్రకారం, పది సంవత్సరాలకు ఒకసారి జనాభాను లెక్కిస్తారు.

C. భారతదేశంలో రాబోయే దశాబ్ద జనాభా లెక్కలు, పదహారవ జనాభా లెక్కలు అవుతాయి.

**సరైన** వ్యాఖ్య/లను ఎంపిక చేయుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C

(3) A మరియు C మాత్రమే (4) C మాత్రమే

13. Match the following population characteristics of adults in India (age 15-49 years) with their percentages in 2019-21 as per National Family Health Survey-5 :

| Population Characteristic | | Percentage of Population (Approximately) | |
|---|---|---|---|
| A. | Women who are literate | I. | 41.0 |
| B. | Men who are literate | II. | 71.5 |
| C. | Women with 10 or more years of schooling | III. | 84.4 |
| D. | Men with 10 or more years of schooling | IV. | 50.2 |

Choose the correct answer :

(1) A-II, B-III, C-I, D-IV
(2) A-III, B-I, C-IV, D-II
(3) A-II, B-I, C-III, D-IV
(4) A-IV, B-II, C-III, D-I

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, భారతదేశంలో 15-49 సంవత్సరాల వయస్సు ఉన్న వయోజన (adult) జనాభా లక్షణాలను 2019-21 లో ఆ లక్షణాల జనాభా శాతంతో జతపరచుము :

| జనాభా లక్షణం | | జనాభా శాతం (సుమారుగా) | |
|---|---|---|---|
| A. | అక్షరాస్యులైన మహిళలు | I. | 41.0 |
| B. | అక్షరాస్యులైన పురుషులు | II. | 71.5 |
| C. | 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పాఠశాలకు వెళ్ళిన మహిళలు | III. | 84.4 |
| D. | 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పాఠశాలకు వెళ్ళిన పురుషులు | IV. | 50.2 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-II, B-III, C-I, D-IV
(2) A-III, B-I, C-IV, D-II
(3) A-II, B-I, C-III, D-IV
(4) A-IV, B-II, C-III, D-I

14. Arrange the following Deputy Chairmen of the Planning Commission in India in chronological order :

A. Montek Singh Ahluwalia
B. S.B. Chavan
C. K.C. Pant
D. Pranab Mukherjee

The correct order is :

(1) A, D, B, C (2) C, B, D, A (3) B, D, C, A (4) B, A, C, D

భారతదేశంలో ప్రణాళికా సంఘం యొక్క క్రింది ఉపచైర్మన్‌లను కాలక్రమానుసారం అమర్చుము :

A. మాంటెక్ సింగ్ అహ్లువాలియ
B. యస్.బి. చవాన్
C. కె.సి. పంత్
D. ప్రణబ్ ముఖర్జీ

సరైన క్రమాన్ని ఎంపిక చేయుము :

(1) A, D, B, C (2) C, B, D, A (3) B, D, C, A (4) B, A, C, D

15. Which of the following statements are NOT true in relation to national income ?

A. National income estimated with a base year is called national income at constant prices.
B. National income estimated in current year prices is known as real national income.
C. In India, National Sample Survey Organisation (NSSO) provides national income estimates.

Choose the correct answer :

(1) A and C only (2) B and C only (3) A and B only (4) A, B and C

జాతీయాదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు కాదు ?

A. ఆధార సంవత్సరంతో అంచనా వేసిన జాతీయాదాయాన్ని స్థిర ధరలలో జాతీయాదాయం అంటారు.
B. ప్రస్తుత సంవత్సర ధరలలో అంచనా వేయబడిన జాతీయాదాయాన్ని వాస్తవిక (real) జాతీయాదాయం అంటారు.
C. భారతదేశంలో నేషనల్ శ్యాంపుల్ సర్వే ఆర్గనైజేషన్ జాతీయాదాయ అంచనాలను అందిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

16. Consider the following statements with regard to the national income estimates in India :

A. The first official estimates of national income in independent India were prepared by the Central Statistical Organisation (CSO).

B. The Government of India merged the Central Statistical Office and National Sample Survey Office (NSSO) in 2016.

C. The National Statistical Office (NSO) was established under the Ministry of Statistics and Programme Implementation (MoSPI).

Choose the **correct** statement/s :

(1) B and C only
(2) A, B and C
(3) A only
(4) A and C only

భారతదేశ జాతీయాదాయ అంచనాకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిగణింపుము :

A. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశంలో మొట్టమొదటి అధికారిక జాతీయాదాయ అంచనాలను కేంద్ర గణాంక సంస్థ (CSO) రూపొందించింది.

B. 2016 లో భారత ప్రభుత్వం కేంద్ర గణాంక కార్యాలయాన్ని మరియు నేషనల్ శాంపుల్ సర్వే కార్యాలయాన్ని కలిపి వేసింది.

C. గణాంక మరియు పథకాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

**సరైన** వ్యాఖ్య(ల)ను ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే
(2) A, B మరియు C
(3) A మాత్రమే
(4) A మరియు C మాత్రమే

17. Which of the following statements is/are true in relation to agriculture labour as per Annual Periodic Labour Force Survey Report 2021-22 (based on broad industry division as per National Industrial Classification-2008) ?

A. The percentage of male agricultural workers (all India level in usual status) was less than 40% of total agricultural workers (all India level in usual status).

B. The percentage of female agricultural workers (all India level in usual status) was around 66% of total agricultural workers (all India level in usual status).

Choose the **correct** answer :

(1) B only
(2) A and B Both
(3) Neither A nor B
(4) A only

సంవత్సరిక కాలక్రమ శ్రామిక శక్తి సర్వే నివేదిక 2021-22 (జాతీయ పారిశ్రామిక వర్గీకరణ 2008 ప్రకారం విస్తృత పారిశ్రామిక విభజన ఆధారంగా) ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. భారతదేశంలోని మొత్తం సాధారణ స్థాయి వ్యవసాయ కార్మికులలో, భారతదేశంలోని సాధారణ స్థాయి పురుష వ్యవసాయ కార్మికులు 40% కంటే తక్కువగా ఉన్నారు.

B. భారతదేశంలోని మొత్తం సాధారణ స్థాయి వ్యవసాయ కార్మికులలో, భారతదేశంలోని సాధారణ స్థాయి మహిళా వ్యవసాయ కార్మికులు సుమారుగా 66% ఉన్నారు.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

18. Which of the following statements related to national income in India is/are correct ?

A. The growth rate of nominal gross value added (GVA) at basic prices was more in 2022-23 compared to its growth rate in 2021-22.

B. In 2022-23, the per capita income at current prices was more than the per capita income at constant prices.

C. The per capita net state domestic product at current prices (base year 2011-12) in 2022-23 was more in Telangana than in Haryana.

Choose the **correct** answer :

(1) A and C only (2) A, B and C (3) B and C only (4) A only

భారతదేశంలో జాతీయాదాయానికి సంబంధించిన క్రింది వ్యాఖ్య/లలో ఏది/ఏవి ఒప్పు ?

A. 2022-23 లో ప్రాథమిక ధరలలో ద్రవ్యరూప స్థూల విలువ మదింపు (GVA) వృద్ధి రేటును, 2021-22 లో ప్రాథమిక ధరలలో ద్రవ్యరూప స్థూల విలువ మదింపు వృద్ధి రేటుతో పోల్చినప్పుడు, 2022-23 లో ఎక్కువగా ఉంది.

B. 2022-23 లో ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయం స్థిర ధరల వద్ద తలసరి ఆదాయం కంటే ఎక్కువగా ఉంది.

C. 2022-23 లో ప్రస్తుత ధరలలో తలసరి నికర రాష్ట్ర దేశీయోత్పత్తి (ఆధార సంవత్సరం 2011-12 లో) హర్యానాలో కంటే తెలంగాణలో ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C (3) B మరియు C మాత్రమే (4) A మాత్రమే

19. As per the second advance estimates of national income 2022-23 released by the Ministry of Statistics and Programme Implementation, Government of India, which of the following statements are true in relation to the growth of gross value added (GVA) of agriculture and allied sectors at 2011-12 prices.

A. In 2020-21, agriculture and allied sectors registered a growth rate of around 4%.

B. The growth rate registered by the agriculture and allied sectors in 2021-22 was more than 3%.

C. In 2022-23, agriculture and allied sectors registered 8% growth rate .

Choose the **correct** answer :

(1) A and B only (2) A, B and C (3) A and C only (4) B and C only

భారత ప్రభుత్వపు గణాంక మరియు పథకాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన జాతీయాదాయం 2022-23 రెండవ ముందస్తు అంచనాల ప్రకారం, 2011-12 ధరలలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల స్థూల విలువ మదింపు వృద్ధికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. 2020-21 లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు సుమారుగా 4% వృద్ధి రేటును నమోదు చేశాయి.

B. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు 2021-22 లో నమోదు చేసిన వృద్ధి రేటు 3% కంటే ఎక్కువ.

C. 2022-23 లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు 8% వృద్ధిని నమోదు చేశాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C

(3) A మరియు C మాత్రమే (4) B మరియు C మాత్రమే

20. Which of the following statements is/are true in relation to national income ?

A. The value of only intermediate goods and services produced within the geographical boundaries of a nation in a given time period i.e. in one year, is called gross domestic product (GDP) at market prices.

B. While estimating gross national income, net foreign income, if it is positive, is subtracted from GDP.

Choose the **correct** answer :

(1) B only (2) A and B both (3) Neither A nor B (4) A only

జాతీయాదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఒక నిర్దిష్ట కాలంలో i.e. ఒక సంవత్సర కాలంలో, ఒక దేశ భౌగోళిక సరిహద్దుల లోపల ఉత్పత్తి చేయబడిన మధ్యరకం వస్తు సేవల విలువను మాత్రమే మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తి అంటారు.

B. స్థూల జాతీయాదాయాన్ని అంచనా వేసేటప్పుడు, నికర విదేశీ ఆదాయాన్ని, అది ధనాత్మకంగా ఉంటే, స్థూల దేశీయోత్పత్తి నుండి తీసివేస్తారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

21. Match the following indices with their values relating to India :

| | Index and Year | | Value |
|---|---|---|---|
| A. | Gender Inequality Index in 2022 | I. | 0.437 |
| B. | Human Development Index in 2022 | II. | 0.576 |
| C. | Human Development Index in 2021 | III. | 0.633 |
| | | IV. | 0.644 |

Choose the correct pairs :

(1) A-I, B-IV, C-III (2) A-I, B-III, C-II (3) A-IV, B-II, C-III (4) A-II, B-IV, C-I

భారతదేశానికి సంబంధించి క్రింది సూచీలను వాటి యొక్క విలువలతో జతపరచుము :

| | సూచీ మరియు సంవత్సరం | | విలువ |
|---|---|---|---|
| A. | 2022 లో లింగ అసమానత సూచీ | I. | 0.437 |
| B. | 2022 లో మానవ అభివృద్ధి సూచీ | II. | 0.576 |
| C. | 2021 లో మానవ అభివృద్ధి సూచీ | III. | 0.633 |
| | | IV. | 0.644 |

సరైన జతలను ఎంపిక చేయుము :

(1) A-I, B-IV, C-III (2) A-I, B-III, C-II (3) A-IV, B-II, C-III (4) A-II, B-IV, C-I

22. Match the following production of various crops (second advance estimates) in India for the year 2023-24 :

| | Crop Name | | Production (in Lakh Metric Tonnes, approximately) |
|---|---|---|---|
| A. | Rice (Rabi) | I. | 128.9 |
| B. | Shree anna (Kharif) | II. | 228.4 |
| C. | Oil seeds (Kharif) | III. | 97.5 |
| D. | Maize (Rabi) | IV. | 123.6 |

Choose the correct answer :

(1) A-IV, B-I, C-II, D-III
(2) A-I, B-II, C-III, D-IV
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-IV, B-III, C-II, D-I

భారతదేశంలో క్రింది పంటలను 2023-24 లో, ఆ పంటల ఉత్పత్తి (రెండవ ముందస్తు అంచనా) తో జతపరచుము :

| | పంట పేరు | | ఉత్పత్తి (లక్షల మెట్రిక్ టన్నులలో సుమారుగా) |
|---|---|---|---|
| A. | వరి (రబీ) | I. | 128.9 |
| B. | శ్రీ అన్న (ఖరీఫ్) | II. | 228.4 |
| C. | నూనె గింజలు (ఖరీఫ్) | III. | 97.5 |
| D. | మొక్కజొన్న (రబీ) | IV. | 123.6 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-IV, B-I, C-II, D-III
(2) A-I, B-II, C-III, D-IV
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-IV, B-III, C-II, D-I

23. Arrange the following states in India in ascending order based on percentage of population below 15 years of age in each state, in 2020-21, as per National Family Health Survey-5 :

A. Arunachal Pradesh B. Chattisgarh C. Jharkhand D. Punjab

Choose the correct answer :

(1) B, A, D, C (2) A, B, C, D (3) C, D, B, A (4) D, B, A, C

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, 2020-21 లో, భారతదేశంలోని క్రింది ప్రతి రాష్ట్రంలో 15 సంవత్సరాల వయస్సు కంటె తక్కువ వయస్సు ఉన్న జనాభా శాతం ఆధారంగా వాటిని ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. అరుణాచల్ ప్రదేశ్ B. ఛత్తీస్‌గఢ్ C. ఝార్ఖండ్ D. పంజాబ్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, D, C (2) A, B, C, D (3) C, D, B, A (4) D, B, A, C

21. Match the following indices with their values relating to India :

| | Index and Year | | Value |
|---|---|---|---|
| A. | Gender Inequality Index in 2022 | I. | 0.437 |
| B. | Human Development Index in 2022 | II. | 0.576 |
| C. | Human Development Index in 2021 | III. | 0.633 |
| | | IV. | 0.644 |

Choose the **correct** pairs :

(1) A-I, B-IV, C-III (2) A-I, B-III, C-II (3) A-IV, B-II, C-III (4) A-II, B-IV, C-I

భారతదేశానికి సంబంధించి క్రింది సూచీలను వాటి యొక్క విలువలతో జతపరచుము :

| | సూచీ మరియు సంవత్సరం | | విలువ |
|---|---|---|---|
| A. | 2022 లో లింగ అసమానత సూచీ | I. | 0.437 |
| B. | 2022 లో మానవ అభివృద్ధి సూచీ | II. | 0.576 |
| C. | 2021 లో మానవ అభివృద్ధి సూచీ | III. | 0.633 |
| | | IV. | 0.644 |

సరైన జతలను ఎంపిక చేయుము :

(1) A-I, B-IV, C-III (2) A-I, B-III, C-II (3) A-IV, B-II, C-III (4) A-II, B-IV, C-I

22. Match the following production of various crops (second advance estimates) in India for the year 2023-24 :

| | Crop Name | | Production (in Lakh Metric Tonnes, approximately) |
|---|---|---|---|
| A. | Rice (Rabi) | I. | 128.9 |
| B. | Shree anna (Kharif) | II. | 228.4 |
| C. | Oil seeds (Kharif) | III. | 97.5 |
| D. | Maize (Rabi) | IV. | 123.6 |

Choose the **correct** answer :

(1) A-IV, B-I, C-II, D-III
(2) A-I, B-II, C-III, D-IV
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-IV, B-III, C-II, D-I

భారతదేశంలో క్రింది పంటలను 2023-24 లో, ఆ పంటల ఉత్పత్తి (రెండవ ముందస్తు అంచనా) తో జతపరచుము :

| | పంట పేరు | | ఉత్పత్తి (లక్షల మెట్రిక్ టన్నులలో సుమారుగా) |
|---|---|---|---|
| A. | వరి (రబీ) | I. | 128.9 |
| B. | శ్రీ అన్న (ఖరీఫ్) | II. | 228.4 |
| C. | నూనె గింజలు (ఖరీఫ్) | III. | 97.5 |
| D. | మొక్కజొన్న (రబీ) | IV. | 123.6 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-IV, B-I, C-II, D-III
(2) A-I, B-II, C-III, D-IV
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-IV, B-III, C-II, D-I

23. Arrange the following states in India in ascending order based on percentage of population below 15 years of age in each state, in 2020-21, as per National Family Health Survey-5 :

A. Arunachal Pradesh B. Chattisgarh C. Jharkhand D. Punjab

Choose the **correct** answer :

(1) B, A, D, C (2) A, B, C, D (3) C, D, B, A (4) D, B, A, C

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం, 2020-21 లో, భారతదేశంలోని క్రింది ప్రతి రాష్ట్రంలో 15 సంవత్సరాల వయస్సు కంటె తక్కువ వయస్సు ఉన్న జనాభా శాతం ఆధారంగా వాటిని ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. అరుణాచల్ ప్రదేశ్ B. ఛత్తీస్‌గఢ్ C. ఝార్ఖండ్ D. పంజాబ్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, D, C (2) A, B, C, D (3) C, D, B, A (4) D, B, A, C

24. Which of the following statement(s) is/are true in relation to India's population ?
A. With regard to India's population growth, the year 1921 is regarded as the year of 'Great Divide'.
B. The total fertility rate in India in 2017 was 1.9.
C. The crude birth rate of population in India in 2020 was around 24 per 10,000 population.
Choose the **correct** answer :
(1) A, B and C (2) B only (3) A only (4) A and B only
భారతదేశ జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. భారతదేశ జనాభా వృద్ధికి సంబంధించి 1921 వ సంవత్సరాన్ని 'గొప్ప విభజన' సంవత్సరంగా చెప్పుతారు.
B. భారతదేశంలో 2017 లో మొత్తం సంతానోత్పత్తి రేటు 1.9 గా ఉంది.
C. 2020 లో భారతదేశ జనాభా యొక్క ముతక జననాల రేటు (crude birth rate) ప్రతి 10,000 జనాభాకు 24 గా ఉంది.
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A, B మరియు C (2) B మాత్రమే (3) A మాత్రమే (4) A మరియు B మాత్రమే

25. Which of the following statements about Indian agriculture and allied sectors are/is correct ?
A. India was the largest producer of milk in 2021-22 in the world.
B. In India, 16th livestock census were conducted in 2020.
Choose the **correct** answer :
(1) Neither A nor B (2) A only
(3) B only (4) Both A and B
భారతదేశ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏవి/ఏది సరైనవి/ది ?
A. 2021-22 లో ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద పాల ఉత్పత్తిదారు.
B. భారతదేశంలో 16వ పశు గణాంకాలు (livestock census) 2020 లో నిర్వహించారు.
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B రెండూ కావు (2) A మాత్రమే
(3) B మాత్రమే (4) A మరియు B రెండూ

26. Match the following major sectors with the percentage share of India's exports (in US dollars) in the year 2021-22 :

| Major Sector | Percentage Share (approximately) |
|---|---|
| A. Agriculture and allied products | I. 67.8 |
| B. Ores and minerals | II. 11.9 |
| C. Manufactured goods | III. 16.4 |
| D. Crude and petroleum products (including coal) | IV. 2.0 |

Choose the **correct** answer :
(1) A-IV, B-III, C-I, D-II (2) A-III, B-II, C-I, D-IV
(3) A-II, B-III, C-I, D-IV (4) A-II, B-IV, C-I, D-III
క్రింది ప్రధాన రంగాలను 2021-22 లో భారతదేశ ఎగుమతులలో ఆ రంగాల వాటాతో (అమెరికా డాలర్‌లలో) జతపరచుము :

| ప్రధాన రంగాలు | వాటా శాతం (సుమారుగా) |
|---|---|
| A. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు | I. 67.8 |
| B. ముడి ఖనిజాలు (ores) మరియు ఖనిజాలు (minerals) | II. 11.9 |
| C. తయారీ వస్తువులు | III. 16.4 |
| D. క్రూడ్ మరియు పెట్రోలియం ఉత్పత్తులు (బొగ్గుతో కలిపి) | IV. 2.0 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A-IV, B-III, C-I, D-II (2) A-III, B-II, C-I, D-IV
(3) A-II, B-III, C-I, D-IV (4) A-II, B-IV, C-I, D-III

27. Consider the following statements :

**Assertion A :** As per the provisional estimates, the services sector in India is estimated to have grown at above 7 percent in the financial year 2023-24.

**Reason R :** Both Goods and Services Tax collections and the issuance of e-way bills resulted in single digit growth of average daily toll collection and failed to support the transportation services growth in 2023-24.

Choose the **correct** answer :

(1) Both **A** and **R** are true and **R** is the correct explanation of **A**.
(2) **A** is false but **R** is true.
(3) Both **A** and **R** are true but **R** is not the correct explanation of **A**.
(4) **A** is true but **R** is false.

క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

**ప్రతిపాదన A :** తాత్కాలిక అంచనాల ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని సేవా రంగం వృద్ధి రేటు 7% కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయటం జరిగింది.

**కారణం R :** వస్తు సేవల పన్ను రాబడులు మరియు ఇ-రహదారి బిల్లుల జారీ కారణంగా రోజువారీ సగటు టోల్ వసూళ్ళు ఒక్క సంఖ్య వృద్ధి (single digit growth) కి పరిమితమై, 2023-24 లో రవాణా సేవల వృద్ధికి ఊతం ఇవ్వలేదు.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** మరియు **R** ఒప్పు, **A** కు **R** సరైన కారణం.
(2) **A** తప్పు కాని **R** ఒప్పు.
(3) **A** మరియు **R** ఒప్పు కాని **A** కు **R** సరైన కారణం కాదు.
(4) **A** ఒప్పు కాని **R** తప్పు.

28. Which of the following statements is/are true in relation to cottage and small scale industries in India ?

A. Basket weaving and pottery making are examples of cottage industries.
B. Small scale industries are more capital intensive compared to cottage industries.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

భారతదేశంలో కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. బుట్టల అల్లిక మరియు కుండల తయారీ కుటీర పరిశ్రమలకు ఉదాహరణలు.
B. కుటీర పరిశ్రమలతో పోల్చినప్పుడు, చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువ మూలధన సాంద్రితను కలిగి ఉంటాయి.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

29. Which of the following statements are true in relation to national income of India ?

A. In the estimation of gross national income, the income generated in a given year, within the geographical boundaries of a country only is considered.
B. The income earned by the Indian citizens by working abroad is a part of India's gross national income at market prices.
C. To arrive gross value added at basic prices, indirect taxes are added to gross domestic product at market prices.
D. Gross value added at factor cost is equal to gross value added at basic prices less net production taxes.

Choose the **correct** answer :

(1) A, C and D only (2) B, C and D only (3) A, B, C and D (4) B and D only

భారతదేశ జాతీయాదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. స్థూల జాతీయోత్పత్తిని అంచనా వేయటానికి, ఒక నిర్దిష్ట సంవత్సరంలో, ఒక దేశ భౌగోళిక సరిహద్దుల లోపల సృష్టించబడిన ఆదాయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.
B. భారత పౌరులు ఇతర దేశాలలో పని చేసి, ఆర్జించిన ఆదాయం భారతదేశ జాతీయాదాయంలో ఒక భాగంగా ఉంటుంది.
C. ఆధార ధరలలో (basic prices) స్థూల విలువ మదింపును (GVA) అంచనా వేయటానికి మార్కెట్ ధరలలో స్థూల దేశీయోత్పత్తికి పరోక్ష పన్నులను కలుపుతారు.
D. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల విలువ మదింపు = ఆధార ధరలలో (basic prices) స్థూల విలువ మదింపు – నికర ఉత్పత్తి పన్నులు.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, C మరియు D మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D
(4) B మరియు D మాత్రమే

30. In India, the levy of wealth tax has been abolished with effect from the assessment year :
(1) 2019-20 (2) 2016-17 (3) 2014-15 (4) 2011-12

భారతదేశంలో సంపద పన్ను వేయటాన్ని ఏ మదింపు సంవత్సరం (assessment year) నుండి రద్దు చేసారు ?
(1) 2019-20 (2) 2016-17 (3) 2014-15 (4) 2011-12

31. Which of the following statements are **correct** about the national multidimensional poverty index (MPI) in India ?
A. The MPI has been estimated for India by National Institution for Transforming India (NITI) Aayog.
B. MPI estimation in India is in line with the global MPI published by the United Nations Development Programme (UNDP), with a few customisations for the Indian context.
C. The MPI estimated by the NITI Aayog has three equally weighted dimensions : health, education and standard of living.
D. The MPI index is obtained as the product of head count ratio (HCR) and intensity.

Choose the **correct** answer :
(1) A, C and D only (2) B and C only (3) A and D only (4) A, B, C and D

భారతదేశంలో జాతీయ బహుముఖ పేదరిక సూచికకు (MPI) సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?
A. భారతదేశానికి సంబంధించి, బహుముఖ పేదరిక సూచీని నీతి ఆయోగ్ అంచనా వేయటం జరిగింది.
B. భారతదేశం దృష్ట్యా కొన్ని మార్పులు చేసి, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) ప్రచురించిన ప్రపంచ బహుముఖ పేదరిక సూచీ లాగానే భారతదేశంలో బహుముఖ పేదరిక సూచీని అంచనా వేయటం జరిగింది.
C. నీతి ఆయోగ్ అంచనా వేసిన బహుముఖ పేదరిక సూచీలో ఆరోగ్యం, విద్య మరియు జీవన ప్రమాణం – ఈ మూడు అంశాలకు సమాన భారితాలను ఇవ్వటం జరిగింది.
D. తల లెక్కింపు నిష్పత్తి (head count ratio) మరియు సాంద్రత యొక్క గుణకార మొత్తము బహుముఖ పేదరిక సూచీ.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A, C మరియు D మాత్రమే (2) B మరియు C మాత్రమే
(3) A మరియు D మాత్రమే (4) A, B, C మరియు D

32. Arrange the following countries in descending order based on their foreign trade values (in million US dollars) with India in 2023-24 :
A. United States of America B. Russia C. Singapore D. Japan

Choose the **correct** answer :
(1) B, C, D, A (2) C, A, B, D (3) A, B, C, D (4) D, A, C, B

2023-24 లో భారతదేశంతో క్రింది దేశాల విదేశీ వర్తక విలువల (మిలియన్ అమెరికా డాలర్‌లలో) ఆధారంగా, వాటిని అవరోహణ క్రమంలో అమర్చుము :
A. అమెరికా సంయుక్త రాష్ట్రాలు B. రష్యా C. సింగపూర్ D. జపాన్

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B, C, D, A (2) C, A, B, D (3) A, B, C, D (4) D, A, C, B

33. Which of the following statements is/are true in relation to services sector in India ?
A. Transport and hospitality services are sub-sectors of services sector.
B. Central government has introduced the 'Service Exports from India Scheme' in 2015.

Choose the **correct** answer :
(1) B only (2) Both A and B
(3) Neither A nor B (4) A only

భారతదేశంలో సేవా రంగానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. రవాణా మరియు ఆతిథ్య సేవలు సేవా రంగంలో ఒక ఉపభాగం.
B. 2015 లో భారత ప్రభుత్వం 'భారతదేశం నుండి సేవల ఎగుమతుల పథకం' అనే దానిని ప్రవేశపెట్టింది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మాత్రమే (2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

34. Which of the following goals/objectives is/are mentioned in the National Population Policy (NPP) 2000 ?

A. Achieve universal immunization of children against all vaccine preventable diseases.

B. Promote delayed marriage after 21 years of age.

C. Achieve a stable population by 2047.

Choose the correct answer :

(1) A only (2) B and C only

(3) A and C only (4) A, B and C

జాతీయ జనాభా విధానం-2000 లో క్రింది ఏ లక్ష్యాలను/ఉద్దేశాలను పేర్కొనటం జరిగింది ?

A. పిల్లలకు టీకా మందు ఇవ్వటం ద్వారా నివారించ గలిగే వ్యాధులను అరికట్టటం ద్వారా పిల్లలలో సార్వత్రిక రోగ నిరోధక శక్తిని సాధించటం.

B. 21 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు వివాహాన్ని వాయిదా వేసేటట్లు ప్రోత్సాహించటం.

C. 2047 వరకు జనాభా సుస్థిరత (stable) ను సాధించటం.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

35. Which of the following statements is/are true in relation to the estimation of national income with the help of output method ?

A. Under this method, the market value of final goods and services in an economy in a given year is considered for the estimation of national income.

B. Under this method, to avoid double counting, the value of intermediary goods is not considered while estimating the national income.

Choose the correct answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

ఉత్పత్తి పద్ధతి ద్వారా జాతీయాదాయాన్ని అంచనా వేయటానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఈ పద్ధతిలో జాతీయాదాయాన్ని అంచనా వేయటానికి ఒక నిర్దిష్ట సంవత్సరంలో ఒక ఆర్థిక వ్యవస్థలోని అంతిమ వస్తు సేవల మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుంటారు.

B. ఈ పద్ధతిలో, ఒకే అంశాన్ని రెండు సార్లు లెక్కించకుండా ఉండేందుకు గాను, మధ్యరకం (intermediary) వస్తువుల విలువను పరిగణనలోకి తీసుకోరు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

36. Which of the following statements about the Finance Commissions of India are **correct** ?

A. As per the Article 280(1) of the Constitution of India, Finance Commission is constituted to make recommendations on the distribution of net proceeds of taxes between the union and the states.

B. The 15th Finance Commission made its recommendations for a six-year period from 2020-21 to 2025-26.

C. The 16th Finance Commission's recommendations would cover the period of five years commencing April 1, 2026.

D. The 16th Finance Commission shall make its report available by 31st October 2024.

Choose the **correct** answer :

(1) B, C and D only (2) A, C and D only (3) B and C only (4) A, B and C only

భారతదేశంలోని ఆర్థిక సంఘాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య, నికర పన్ను రాబడిని పంపిణీ చేయటానికి సంబంధించి సిఫారస్‌లు చేయటానికి గాను భారత రాజ్యాంగంలోని అధికరణం 280(1) ప్రకారం ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

B. 15వ ఆర్థిక సంఘం 2020-21 నుండి 2025-26 వరకు అనగా ఆరు సంవత్సరాల కాలానికి సిఫారస్‌లు చేయటం జరిగింది.

C. 16వ ఆర్థిక సంఘం సిఫారస్‌లు 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి మొదలై వచ్చే ఐదు సంవత్సరాలకు సంబంధించి ఉంటాయి.

D. 16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2024 అక్టోబర్ 31 నాటికి అందించాలి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, C మరియు D మాత్రమే (2) A, C మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

37. As per the 'India State of Forest Report (ISFR) 2021', which of the following statements on forest cover in India is/are **correct** ?
A. The total forest cover of the country was less than one-fifth of the total geographical area.
B. The forest cover in Telangana was more than one-fifth of the state's geographical area.
Choose the **correct** answer :
(1) B only
(2) Both A and B
(3) Neither A nor B
(4) A only

'భారత రాజ్య అటవీ నివేదిక (ఇండియా స్టేట్ ఫారెస్ట్ రిపోర్ట్) 2021' ప్రకారం, భారతదేశంలో అటవీ విస్తీర్ణంపై కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **సరైనది/వి** ?
A. దేశం యొక్క మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో మొత్తం అటవీ విస్తీర్ణం ఐదవ వంతు కంటే తక్కువగా ఉంది.
B. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ విస్తీర్ణం ఐదవ వంతు కంటే ఎక్కువగా ఉంది.
సరైన జవాబును ఎంపిక చేయుము :
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

38. Which of the following is **not** a component of India's external debt ?
(1) Bilateral debt
(2) Private corporate debt
(3) External commercial borrowings
(4) Multilateral debt

క్రింది వాటిలో ఏది భారతదేశ బహిర్గత ఋణంలో ఒక భాగం **కాదు** ?
(1) ద్వైపాక్షిక ఋణం
(2) ప్రయివేటు కార్పోరేట్ ఋణం
(3) బహిర్గత వాణిజ్య ఋణాలు
(4) బహుళ పక్షీయ ఋణం

39. Arrange the following crops in descending order based on yield per hectare of these crops in India in 2021-22 (as per 4th advance estimates) :
A. Rice B. Wheat C. Bajra D. Maize
Choose the **correct** answer :
(1) D, B, C, A (2) B, D, A, C (3) C, A, D, B (4) A, C, B, D

భారతదేశంలో, 2021-22 లో ప్రతి హెక్టారుకు పంటల దిగుబడి (4 వ ముందస్తు అంచనాలు) ఆధారంగా క్రింది పంటలను అవరోహణ క్రమంలో అమర్చుము.
A. వరి (rice) B. గోధుమ C. సజ్జ D. మొక్కజొన్న
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) D, B, C, A (2) B, D, A, C (3) C, A, D, B (4) A, C, B, D

40. Consider the following statements related to 'Nagar Van Yojana' (NVY) :
A. The scheme has been implemented by the Ministry of Environment, Forest and Climate Change, Government of India since 2016.
B. The funds for the scheme are available under National Compensatory Afforestation Fund (CAMPA) during 2020-21 to 2024-25.
C. The scheme aims to enhance the quality of life of city dwellers.
Choose the **correct** answer :
(1) A and B only
(2) B and C only
(3) A and C only
(4) A, B and C

'నగర వన యోజన' (NVY) కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించుము :
A. భారత ప్రభుత్వపు పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ 2016 నుండి ఈ పథకాన్ని అమలు చేస్తున్నది.
B. 2020-21 నుండి 2024-25 వరకు నేషనల్ కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ (CAMPA) కింద ఈ పథకం కోసం నిధులు అందుబాటులో ఉన్నాయి.
C. నగర వాసుల జీవన నాణ్యతను మెరుగు పరచడాన్ని ఈ పథకం లక్ష్యంగా పెట్టుకుంది.
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) A, B మరియు C

41. Match the following crops with their largest producing states in 2021 - 22 (as per fourth advance estimates) in India :

| | Crop | | Largest Producing State |
|---|---|---|---|
| A. | Rice | I. | Karnataka |
| B. | Sunflower | II. | Gujarat |
| C. | Total pulses | III. | West Bengal |
| D. | Groundnut | IV. | Madhya Pradesh |

Choose the correct answer :

(1) A-II, B-III, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-III, B-I, C-IV, D-II
(4) A-I, B-II, C-IV, D-III

భారతదేశంలో 2021-22 (నాల్గవ ముందస్తు అంచనాల ప్రకారం)లో, కింది పంటలను వాటిని అత్యధికంగా పండించిన రాష్ట్రాలతో జతపరచుము.

| | పంట | | అతి పెద్ద ఉత్పత్తి రాష్ట్రం |
|---|---|---|---|
| A. | వరి (rice) | I. | కర్నాటక |
| B. | పొద్దు తిరుగుడు | II. | గుజరాత్ |
| C. | మొత్తం పప్పు ధాన్యాలు | III. | పశ్చిమ బెంగాల్ |
| D. | వేరు శనగ | IV. | మధ్య ప్రదేశ్ |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-II, B-III, C-I, D-IV
(2) A-IV, B-II, C-III, D-I
(3) A-III, B-I, C-IV, D-II
(4) A-I, B-II, C-IV, D-III

42. Which of the following statements is/are true in relation to Pradhan Mantri Krishi Sinchayee Yojana (PMKSY) ?

A. It consists of two major components namely :
   i. Accelerated Irrigation Benefit Programme (AIBP) and
   ii. Her Khet Ko Pani (HKKP).

B. It consists of two components namely Per Drop More Crop (PDMC) and Watershed Development Component (WDC).

C. Her Khet Ko Pani has four sub-components.

Choose the correct answer :

(1) A, B and C (2) A and B only (3) A only (4) B and C only

ప్రధానమంత్రి క్రిషి సించాయీ యోజన (PMKSY) పథకానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఇందులో రెండు ప్రధాన భాగాలు ఉన్నాయి. అవి :
   i. వేగవంతమైన నీటి పారుదల ప్రయోజన కార్యక్రమం (AIBP) మరియు
   ii. హర్ ఖేత్ కో పాని (HKKP).

B. ఇందులో రెండు భాగాలు ఉన్నాయి. అవి ప్రతి చుక్కకు ఎక్కువ పంట (PDMC) మరియు వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ (WDC).

C. హర్ ఖేత్ కో పాని (HKKP) నాలుగు ఉపభాగాలను కలిగి ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C (2) A మరియు B మాత్రమే (3) A మాత్రమే (4) B మరియు C మాత్రమే

43. Which of the following methods are used to measure gross domestic product (GDP) in India ?

A. Savings method B. Output method C. Income method D. Expenditure method

Choose the correct methods :

(1) B, C and D only
(2) C and D only
(3) B and C only
(4) A, B, C and D

క్రింది పద్ధతులలో వేటిని భారతదేశంలో స్థూల దేశీయోత్పత్తిని కొలవటానికి ఉపయోగిస్తారు ?

A. పొదుపు పద్ధతి B. ఉత్పత్తి పద్ధతి C. ఆదాయ పద్ధతి D. వ్యయ పద్ధతి

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) C మరియు D మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) A, B, C మరియు D

44. Which of the following statements are true in relation to India's population as per the Report of Technical Group on Population Projections for India and States 2011-2036, Ministry of Health and Family Welfare ?

A. The population aged 15-29 years was more than one-fourth of total population of India in 2021.

B. Fertility rate and the life expectancy are going to increase during 2011-2036.

C. Out of the total population, the proportion of population aged under 15 years is projected to decline during 2011-2036.

D. Out of the total population, the proportion of elderly population is expected to increase during 2011-2036.

Choose the correct answer.

(1) A, B and C only
(2) A, C and D only
(3) B, C and D only
(4) C and D only

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి 2011-2036 కాలానికి సంబంధించి భారతదేశ జనాభాను అంచనా వేసిన టెక్నికల్ గ్రూప్ నివేదిక ప్రకారం, భారతదేశ జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. 2021 లో 15-29 సంవత్సరాల వయస్సు జనాభా, భారతదేశ మొత్తం జనాభాలో 1/4 వ వంతు కంటే ఎక్కువగా ఉంది.

B. 2011-2036 మధ్యకాలంలో, సంతానోత్పత్తి రేటు మరియు ఆయు: ప్రమాణం పెరగబోతున్నాయి.

C. 2011-2036 మధ్యకాలంలో, మొత్తం జనాభాలో 15 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సు కలిగిన జనాభా అనుపాతం తగ్గుతుందని అంచనా వేయటం జరిగింది.

D. 2011-2036 మధ్యకాలంలో, మొత్తం జనాభాలో వృద్ధ జనాభా శాతం పెరుగుతుందని ఊహించటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) C మరియు D మాత్రమే

45. As per the Fiscal Responsibility and Budget Management framework, which of the following are the limits of the general government debt and the central government debt respectively in gross domestic product by 31st March, 2025 ?

(1) 65% and 45%
(2) 70% and 50%
(3) 75% and 55%
(4) 60% and 40%

2025 మార్చి 31 నాటికి, క్రింది వాటిలో ఏవి కోశ బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ నియమాల ప్రకారం సాధారణ ప్రభుత్వ ఋణం మరియు కేంద్ర ప్రభుత్వ ఋణం యొక్క పరిమితులు స్థూల దేశీయోత్పత్తిలో, వరుసగా :

(1) 65% మరియు 45%
(2) 70% మరియు 50%
(3) 75% మరియు 55%
(4) 60% మరియు 40%

46. Match the following items with proposed expenditure to each item in the Union Budget 2024-25 :

| Item | | Proposed expenditure approximately (in Rs. lakh crore) | |
|---|---|---|---|
| A. | Defence | I. | 1.16 |
| B. | Rural Development | II. | 1.52 |
| C. | Agriculture and allied activities | III. | 2.66 |
| D. | Information technology and telecom | IV. | 4.55 |

Choose the correct answer :

(1) A-II, B-I, C-IV, D-III
(2) A-IV, B-III, C-II, D-I
(3) A-II, B-III, C-I, D-IV
(4) A-IV, B-I, C-III, D-II

క్రింది అంశాలను 2024-25 కేంద్ర బడ్జెట్‌లో వాటిలోని ప్రతి అంశానికి చేసిన ప్రతిపాదిత వ్యయంతో జతపరచుము :

| అంశం | | ప్రతిపాదిత వ్యయం సుమారుగా (లక్షల కోట్ల రూపాయలలో) | |
|---|---|---|---|
| A. | రక్షణ | I. | 1.16 |
| B. | గ్రామీణాభివృద్ధి | II. | 1.52 |
| C. | వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు | III. | 2.66 |
| D. | సమాచార సాంకేతికత మరియు టెలీకమ్ | IV. | 4.55 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-II, B-I, C-IV, D-III
(2) A-IV, B-III, C-II, D-I
(3) A-II, B-III, C-I, D-IV
(4) A-IV, B-I, C-III, D-II

47. Which of the following statements is/are true in relation to national income ?

A. National income at constant prices is a true measure of the purchasing power of people.

B. National income at current prices is a better index of economic welfare as compared with national income at constant prices.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

జాతీయాదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. స్థిర ధరలలో జాతీయాదాయం ప్రజల కొనుగోలు శక్తి తెలుసుకోవటానికి నిజమైన కొలమానం.

B. స్థిర ధరలలో కంటే ప్రస్తుత ధరలలో జాతీయాదాయం, ఆర్థిక సంక్షేమాన్ని సూచించటానికి ఒక మెరుగైన సూచీ.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

48. Which of the following statements is/are correct as per the Economic Survey 2023-24 ?

A. The Indian e-commerce industry is expected to cross US$ 350 billion by 2030.

B. The Indian retail market is highly organised. The share of modern retail (including e-commerce) will increase to 60-65 percent of the total retail over the next 3 to 5 years.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B

(3) Neither A nor B (4) A only

ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం, క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. 2030 నాటికి భారతదేశ ఇ-కామర్స్ పరిశ్రమ 350 బిలియన్ అమెరికా డాలర్లను అధిగమిస్తుందని ఊహించటం జరిగింది.

B. భారతదేశంలో చిల్లర మార్కెట్ (retail market) బాగా సంఘటితమైనది. రాబోయే 3 నుండి 5 సంవత్సరాలలో మొత్తం చిల్లర మార్కెట్‌లో ఆధునిక చిల్లర మార్కెట్ వాటా (ఇ-కామర్స్‌తో కలిపి) 60-65 శాతానికి పెరుగుతుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ

(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

49. Which of the following statements is/are true in relation to agricultural prices in India ?

A. The Agricultural Prices Commission (APC) was set by the government prior to 1970.

B. Representatives from farming community acts as non-official members on the Commission for Agricultural Costs & Prices (CACP).

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

భారతదేశంలో వ్యవసాయక ధరలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ప్రభుత్వం, 1970 కు ముందు వ్యవసాయక ధరల కమీషన్‌ను (APC) ఏర్పాటు చేసింది.

B. రైతు సంఘాల (farming community) ప్రతినిధులు, వ్యవసాయక వ్యయాలు మరియు ధరల కమీషన్‌లో (CACP) అనధికారిక సభ్యులుగా ఉంటారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

50. When compared to the decadal growth rate of population of India during 1991-2001, the decadal growth rate of population of India during 2001-11 (as per census 2011) :

(1) Decreased
(2) Did not change
(3) Increased by about 10%
(4) Increased marginally

1991-2001 లో భారతదేశ జనాభా యొక్క దశాబ్ద వృద్ధి రేటుతో పోల్చినప్పుడు, 2011 జనాభా లెక్కల ప్రకారం, 2001-11 లో భారతదేశ జనాభా యొక్క దశాబ్ద వృద్ధి రేటు :

(1) తగ్గింది
(2) ఎటువంటి మార్పు లేదు
(3) సుమారు 10% పెరిగింది
(4) స్వల్పంగా పెరిగింది

51. As per 2011 population census, which of the following statements related to population of Telangana is/are true ?

A. In Nirmal district, female population was more than male population.
B. In Peddapalli district, rural female population was less than rural male population.
C. In Mahabubabad district, urban female population was more than urban male population.

Choose the **correct** answer :

(1) B only
(2) A and C only
(3) B and C only
(4) A, B and C

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణ జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. నిర్మల్ జిల్లాలో పురుషుల జనాభా కంటే మహిళల జనాభా ఎక్కువగా ఉంది.
B. పెద్దపల్లి జిల్లాలో గ్రామీణ పురుషుల జనాభా కంటే గ్రామీణ మహిళల జనాభా తక్కువగా ఉంది.
C. మహబూబాబాద్ జిల్లాలో పట్టణ పురుషుల జనాభా కంటే పట్టణ మహిళల జనాభా ఎక్కువగా ఉంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) A, B మరియు C

52. Match the following years with the respective gross area in Telangana (as per Telangana State At A Glance, 2024) :

| | Year | | Gross area sown approximately (in lakh acres) |
|---|---|---|---|
| A. | 2019-20 | I. | 185 |
| B. | 2020-21 | II. | 210 |
| C. | 2021-22 | III. | 222 |
| D. | 2022-23 | IV. | 198 |

Choose the **correct** answer :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-I, C-III, D-II
(3) A-I, B-II, C-IV, D-III
(4) A-II, B-IV, C-III, D-I

క్రింది సంవత్సరాలను, తెలంగాణలో వాటి విత్తనాలు నాటిన స్థూల విస్తీర్ణంతో జతపరచుము (తెలంగాణ స్టేట్ ఎట్ ఎ గ్లాన్స్, 2024 ప్రకారం) :

| | సంవత్సరం | | విత్తనాలు నాటిన స్థూల విస్తీర్ణం (లక్షల ఎకరాలలో) |
|---|---|---|---|
| A. | 2019-20 | I. | 185 |
| B. | 2020-21 | II. | 210 |
| C. | 2021-22 | III. | 222 |
| D. | 2022-23 | IV. | 198 |

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-III, B-II, C-I, D-IV
(2) A-IV, B-I, C-III, D-II
(3) A-I, B-II, C-IV, D-III
(4) A-II, B-IV, C-III, D-I

53. Which of the following is the top commodity exported (in value terms) from Telangana in 2023-24, as per Socio -Economic Outlook 2024, Government of Telangana ?

(1) Electric machinery and equipment
(2) Organic chemicals
(3) Pharmaceutical products
(4) Aircraft, Spacecraft and parts

తెలంగాణ ప్రభుత్వం యొక్క సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024 ప్రకారం, క్రింది వాటిలో ఏ వస్తువు తెలంగాణ నుండి 2023-24 లో అత్యధికంగా ఎగుమతి చేయబడిన (విలువ రూపంలో) వస్తువు ?

(1) విద్యుత్ యంత్రాలు మరియు సామాగ్రి
(2) సేంద్రీయ రసాయనాలు
(3) ఔషధ ఉత్పత్తులు
(4) విమాన, అంతరిక్షనౌక మరియు భాగాలు

54. As per 2011 population census, match the following districts in Telangana with population sex ratio of each district :

| Name of the District | | Population Sex Ratio | |
|---|---|---|---|
| A. | Jagitial | I. | 995 |
| B. | Warangal | II. | 1000 |
| C. | Siddipet | III. | 1036 |
| D. | Vikarabad | IV. | 1008 |

Choose the **correct** answer :

(1) A-I, B-II, C-IV, D-III
(2) A-IV, B-III, C-II, D-I
(3) A-III, B-IV, C-I, D-II
(4) A-III, B-I, C-IV, D-II

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలోని క్రింది జిల్లాలను వాటి జనాభా లింగ నిష్పత్తితో జతపరచుము :

| జిల్లా పేరు | | జనాభా లింగ నిష్పత్తి | |
|---|---|---|---|
| A. | జగిత్యాల | I. | 995 |
| B. | వరంగల్ | II. | 1000 |
| C. | సిద్దిపేట | III. | 1036 |
| D. | వికారాబాద్ | IV. | 1008 |

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-I, B-II, C-IV, D-III
(2) A-IV, B-III, C-II, D-I
(3) A-III, B-IV, C-I, D-II
(4) A-III, B-I, C-IV, D-II

55. Match the following classes of land with the extent of standard holding as per Telangana Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973 :

| Class of Land | | Extent of Standard Holding (in acres) | |
|---|---|---|---|
| A. | Double crop wet land, class-A | I. | 35 |
| B. | Double crop wet land, class-F | II. | 10 |
| C. | Dry land, class-G | III. | 50 |
| D. | Dry land, class-J | IV. | 18 |

Choose the **correct** answer :

(1) A-I, B-III, C-IV, D-II
(2) A-III, B-II, C-IV, D-I
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-II, B-I, C-III, D-IV

తెలంగాణ భూసంస్కరణలు (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) చట్టం 1973 ప్రకారం, క్రింది భూమి తరగతులను, ప్రామాణిక కమతం పరిమాణంతో జతపరచుము :

| భూమి తరగతి | | ప్రామాణిక కమతం పరిమాణం (ఎకరాలలో) | |
|---|---|---|---|
| A. | రెండు పంటలు పండే మాగాణి భూమి, తరగతి-A | I. | 35 |
| B. | రెండు పంటలు పండే మాగాణి భూమి, తరగతి-F | II. | 10 |
| C. | మెట్ట భూమి, తరగతి-G | III. | 50 |
| D. | మెట్ట భూమి, తరగతి-J | IV. | 18 |

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-I, B-III, C-IV, D-II
(2) A-III, B-II, C-IV, D-I
(3) A-II, B-IV, C-I, D-III
(4) A-II, B-I, C-III, D-IV

56. Which of the following statements are **true** as per the Budget Estimates 2024-25 of the Telangana state ?

A. For the year 2023-24, the revised estimate of goods and services tax (GST) is more than the budget estimate of GST.

B. Regarding corporation tax, for the year 2023-24, the revised estimate is more than the budget estimate.

C. With regard to the taxes on sales, trade etc. for 2023-24, the budget estimate is less than the revised estimate.

D. Total tax revenue in 2023-24 was estimated less under revised estimate rather than under budget estimate.

Choose the **correct** answer :

(1) B and D only (2) A, B and D only

(3) B, C and D only (4) A and C only

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అంచనాలు 2024-25 ప్రకారం, క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. 2023-24 సంవత్సరానికి సంబంధించి వస్తు సేవల పన్ను యొక్క బడ్జెట్ అంచనా కంటే వస్తు సేవల పన్ను యొక్క సవరించిన అంచనా ఎక్కువగా ఉంది.

B. కార్పోరేషన్ పన్నుకు సంబంధించి 2023-24 సంవత్సరంలో బడ్జెట్ అంచనా కంటే సవరించిన అంచనా ఎక్కువగా ఉంది.

C. 2023-24 లో అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నుకు సంబంధించి, సవరించిన అంచనా కంటే బడ్జెట్ అంచనా తక్కువగా ఉంది.

D. 2023-24 లో మొత్తం పన్ను రాబడి బడ్జెట్ అంచనా క్రింద కంటే సవరించిన అంచనా క్రింద తక్కువగా అంచనా వేయటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు D మాత్రమే (2) A, B మరియు D మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే (4) A మరియు C మాత్రమే

57. Which of the following statements related to per capita income of Telangana is/are **true** ?

A. The growth rate of per capita income (at current prices) of Telangana in 2005-06 was less than 10%.

B. The growth rate of per capita income (at current prices) of Telangana in 2009-10 was less than 3%.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B

(3) Neither A nor B (4) A only

తెలంగాణ తలసరి ఆదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. 2005-06 లో తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధి రేటు (ప్రస్తుత ధరలలో) 10% కంటే తక్కువగా ఉంది.

B. 2009-10 లో తెలంగాణ తలసరి ఆదాయ వృద్ధి రేటు (ప్రస్తుత ధరలలో) 3% కంటే తక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ

(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

58. As per the Agriculture Census 2021-22, the average land holding size in Telangana was :

(1) One hectare (2) Two hectares (3) Three hectares (4) Less than one hectare

వ్యవసాయ గణన 2021-22 ప్రకారం, తెలంగాణలో సగటు భూకమతం పరిమాణం ఎంత ఉంది ?

(1) ఒక హెక్టార్ (2) రెండు హెక్టార్లు (3) మూడు హెక్టార్లు (4) ఒక హెక్టార్ కంటే తక్కువ

59. In 2004-05, which of the following districts in Telangana had relatively higher human development index (HDI) value ?

(1) Nizamabad (2) Adilabad (3) Karimnagar (4) Medak

2004-05 లో తెలంగాణలోని క్రింది జిల్లాలలో ఏ జిల్లా యొక్క మానవ అభివృద్ధి సూచిక (HDI) విలువ సాపేక్షకంగా ఎక్కువగా ఉంది ?

(1) నిజామాబాద్ (2) ఆదిలాబాద్ (3) కరీంనగర్ (4) మెదక్

60. Which of the following state clusters were approved by the Telangana government to support its weavers ?

A. Theratpally B. Pochampally C. Ghatuppal

Choose the correct answer :

(1) A and B only (2) A and C only

(3) B and C only (4) A, B and C

తెలంగాణ ప్రభుత్వం తన నేత కార్మికులకు సహాయం చేయుటానికి క్రింది రాష్ట్ర సమూహాలలో (state clusters) వేటిని ఆమోదించింది ?

A. థీరట్‌పల్లి B. పోచంపల్లి C. ఘటుప్పల్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

61. Which of the following was/were launched in 2015 by the Government of Telangana in relation to Information Technology (IT) sector ?

A. Technology Hub (T-Hub) B. Telangana Academy for Skill and Knowledge (TASK)

C. Telangana Innovation Cell (TGIC)

Choose the correct answer :

(1) B and C only (2) A and B only

(3) A only (4) A, B and C

సమాచార సాంకేతిక రంగానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం 2015 లో క్రింది వాటిలో దేనిని/వేటిని ప్రారంభించింది ?

A. టెక్నాలజీ హబ్ (T-Hub) B. తెలంగాణ నైపుణ్య మరియు జ్ఞాన అకాడమి (TASK)

C. తెలంగాణ నవకల్పన సెల్ (TGIC)

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే (2) A మరియు B మాత్రమే

(3) A మాత్రమే (4) A, B మరియు C

62. As per 2011 population census, which of the following statements related to literacy rates in Telangana are **true** ?

A. The total literacy rate was around 67%.

B. The total literacy rate in rural areas was around 57%.

C. The total literacy rate in urban areas was around 77%.

D. In urban areas, the literacy rate among male was around 87%.

Choose the correct answer :

(1) B and C only (2) A, B and C only (3) A, B and D only (4) A and D only

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలోని అక్షరాస్యతకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. మొత్తం అక్షరాస్యత రేటు సుమారుగా 67% గా ఉంది.

B. గ్రామీణ ప్రాంతాలలో మొత్తం అక్షరాస్యతా రేటు సుమారుగా 57% గా ఉంది.

C. పట్టణ ప్రాంతాలలో మొత్తం అక్షరాస్యతా రేటు సుమారుగా 77% గా ఉంది.

D. పట్టణ ప్రాంతాలలో పురుషులలో అక్షరాస్యతా రేటు సుమారుగా 87% గా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు D మాత్రమే (4) A మరియు D మాత్రమే

63. Consider the following statements with regard to the 'Crop Loan Waiver Scheme 2024' of the Government of Telangana :

A. The scheme applies to short-term and medium-term crop loans.

B. The scheme applies to the crop loans obtained from district cooperative banks, rural banks and scheduled banks.

Choose the **correct** answer :

(1) Neither A nor B (2) B only

(3) A only (4) Both A and B

తెలంగాణ ప్రభుత్వపు 'పంట రుణ మాఫీ పథకం 2024' కు సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. స్వల్పకాలిక మరియు మధ్యకాలిక పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది.

B. జిల్లా సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు మరియు షెడ్యూల్డ్ బ్యాంకుల నుండి తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B రెండూ కావు (2) B మాత్రమే

(3) A మాత్రమే (4) A మరియు B రెండూ

64. Which one of the following statements on 'Gruha Jyothi' scheme of Telangana government is **correct** ?

(1) It aims to benefit low income groups by providing electricity.

(2) Households utilising electricity less than 150 units per month will be benefited under the scheme.

(3) In the Telangana Budget 2024-25, the government proposed about Rs. 2,500 crore for the scheme.

(4) It has been implemented from April 1, 2024.

తెలంగాణ ప్రభుత్వం యొక్క 'గృహ జ్యోతి' పథకానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది **ఒప్పు** ?

(1) విద్యుత్‌ను అందించటం ద్వారా అల్పాదాయ వర్గాలకు ప్రయోజనం కల్పించటం ఈ పథకం ఉద్దేశం.

(2) నెలకు 150 యూనిట్ల కంటే తక్కువగా విద్యుత్‌ను వాడే కుటుంబాలు (households) ఈ పథకం క్రింద ప్రయోజనం పొందుతాయి.

(3) తెలంగాణ బడ్జెట్ 2024-25 లో ఈ పథకానికి సుమారు 2,500 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు.

(4) ఈ పథకాన్ని 2024, ఏప్రిల్ 1 వ తేదీ నుండి అమలు జరుపుతున్నారు.

65. Which of the following statements is **incorrect** with regard to Telangana Industrial Infrastructure Corporation Ltd. (TGIIC) ?

(1) It identifies and develops potential growth centres in Telangana fully equipped.

(2) It provides social and other infrastructure.

(3) It does not use Public Private Participation (PPP) mode.

(4) It provides infrastructure through development of industrial areas in Telangana.

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సౌకర్యాల కార్పోరేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది **తప్పు** ?

(1) పూర్తి స్థాయిలో వృద్ధి చెందటానికి వీలున్న తెలంగాణలోని ప్రదేశాలను గుర్తించి ఇది అభివృద్ధి చేస్తుంది.

(2) ఇది సామాజిక మరియు ఇతర మౌలిక సౌకర్యాలను కల్పిస్తుంది.

(3) ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య పద్ధతిని ఇది ఉపయోగించదు.

(4) తెలంగాణలో పారిశ్రామిక ప్రదేశాలను అభివృద్ధి చేయటం ద్వారా ఇది మౌలిక సౌకర్యాలను కల్పిస్తుంది.

66. Which of the following statements related to health indicators in Telangana in 2022 is/are **true** ?

A. Under 5 mortality rate (as per Sample Registration System -2020) was around 28.

B. The neonatal mortality rate was around 15 (as per Sample Registration System-2020).

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

తెలంగాణలో 2022 లో ఆరోగ్య సూచీలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. ఐదు సంవత్సరాల లోపు మరణాల రేటు (శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్-2020 ప్రకారం) సుమారు 28 గా ఉంది.

B. నవజాత శిశు మరణాల రేటు (శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్-2020 ప్రకారం) సుమారు 15 గా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

67. As per 2011 census, the size of population of Telangana was around :
(1) 3.50 crore (2) 3.40 crore (3) 3.70 crore (4) 3.30 crore
2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణ జనాభా పరిమాణం సుమారుగా :
(1) 3.50 కోట్లు (2) 3.40 కోట్లు (3) 3.70 కోట్లు (4) 3.30 కోట్లు

68. Arrange the following years in ascending order based on the growth rate of gross state domestic product (GSDP) of Telangana in these years, at constant 2004-05 prices :
A. 2005 - 06 B. 2006 - 07 C. 2007 - 08 D. 2008 - 09
Choose the **correct** answer :
(1) C, B, D, A (2) B, A, C, D (3) D, C, A, B (4) A, B, D, C
క్రింది సంవత్సరాలను, ఆయా సంవత్సరాలలో 2004-05 స్థిర ధరలలో, తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి వృద్ధి రేటు ఆధారంగా ఆరోహణ క్రమంలో అమర్చుము :
A. 2005 - 06 B. 2006 - 07 C. 2007 - 08 D. 2008 - 09
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) C, B, D, A (2) B, A, C, D (3) D, C, A, B (4) A, B, D, C

69. Which of the following statements is/are true in relation to human development index (HDI) rank and human development index value of Telangana ?
A. In 2004-05, the HDI value of Telangana was less than 0.40.
B. In 2011-12, the HDI value of Telangana was more than 0.50.
C. In 2004-05, the HDI rank of Telangana was 8 among the major states of India.
Choose the **correct** answer :
(1) A and B only (2) A and C only (3) C only (4) B and C only
తెలంగాణ యొక్క మానవ అభివృద్ధి సూచిక ర్యాంక్ మరియు మానవ అభివృద్ధి సూచిక విలువకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 2004-05 లో తెలంగాణ యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ 0.40 కంటే తక్కువగా ఉంది.
B. 2011-12 లో తెలంగాణ యొక్క మానవ అభివృద్ధి సూచిక విలువ 0.50 కంటే ఎక్కువగా ఉంది.
C. 2004-05 లో తెలంగాణ యొక్క మానవ అభివృద్ధి సూచిక ర్యాంక్ భారతదేశంలోని పెద్ద రాష్ట్రాలలో 8 గా ఉంది.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే
(3) C మాత్రమే (4) B మరియు C మాత్రమే

70. Consider the following regarding Telangana Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973 :
**Assertion A :** This Act received the assent of President of India in 1974.
**Reason R :** According to this Act, the maximum extent of standard holding was fixed at 27 acres Lanka lands.
Choose the **correct** answer :
(1) **A** is true and **R** is true. But **R** is not the correct explanation for **A**.
(2) **A** is true but **R** is false.
(3) **A** is false but **R** is true.
(4) **A** is true and **R** is true. **R** is the correct explanation for **A**.
తెలంగాణ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) చట్టం 1973 కు సంబంధించి క్రింది వాటిని పరిగణింపుము
**ప్రతిపాదన A :** ఈ చట్టం 1974 లో భారత రాష్ట్రపతి యొక్క ఆమోదం పొందటం జరిగింది.
**కారణం R :** ఈ చట్టం ప్రకారం, లంక భూములకు సంబంధించి ప్రామాణిక కమతం గరిష్ఠ పరిమాణాన్ని 27 ఎకరాలుగా నిర్ణయిం జరిగింది.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం కాదు.
(2) **A** ఒప్పు కాని **R** తప్పు.
(3) **A** తప్పు కాని **R** ఒప్పు.
(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం.

71. Which of the following statements about Narayanpet-Kodangal Lift Irrigation Scheme is NOT correct ?
(1) The scheme was envisaged to provide irrigation water in Makthal assembly segment.
(2) It also provides drinking water in Narayanpet and Kodangal segments.
(3) In 2024, the foundation stone for the scheme was laid in February.
(4) The scheme was envisaged to provide irrigation water in Narayanpet and Kodangal assembly constituencies.

నారాయణపేట్–కొడంగల్ ఎత్తిపోతల పథకంకు సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది సరైనది **కాదు** ?
(1) మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలో సాగునీటిని అందించేందుకు ఈ పథకాన్ని రూపొందించారు.
(2) నారాయణపేట్, కొడంగల్ సెగ్మెంట్లలో ఈ పథకం తాగునీటిని కూడా అందించాలి.
(3) 2024 లో ఈ పథకానికి ఫిబ్రవరిలో శంకుస్థాపన జరిగింది.
(4) నారాయణపేట్, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగునీటిని అందించేందుకు ఈ పథకాన్ని రూపొందించారు.

72. Which of the following statements are **true** in relation to gross state value added (GSVA) growth rate at basic prices of Telangana at 2011-12 constant prices ?
A. In 2022-23 (first revised estimates), secondary sector registered negative growth rate.
B. In 2023-24 (advance estimates), the growth rate of primary sector was less than 1%.
C. In 2022-23 (first revised estimates), tertiary sector registered around 9 percent growth rate.
D. In 2023-24 (advance estimates), tertiary sector registered double digit growth rate.

Choose the **correct** answer :
(1) B and C only (2) A, B and C only (3) A and D only (4) C and D only

2011-12 స్థిర ధరల వద్ద, తెలంగాణ యొక్క ఆధార ధరలలో స్థూల రాష్ట్ర విలువ మదింపు (GSVA) వృద్ధి రేటుకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?
A. 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) లో ద్వితీయ రంగం ఋణాత్మక వృద్ధిని నమోదు చేసింది.
B. 2023-24 (ముందస్తు అంచనాలు) లో ప్రాథమిక రంగం వృద్ధి రేటు 1% కంటే తక్కువగా ఉంది.
C. 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) లో తృతీయ రంగం (tertiary sector) సుమారు 9% వృద్ధి రేటును నమోదు చేసింది.
D. 2023-24 (ముందస్తు అంచనాలు) లో తృతీయ రంగం (tertiary sector) రెండంకెల వృద్ధి రేటును నమోదు చేసింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మరియు C మాత్రమే (2) A, B మరియు C మాత్రమే
(3) A మరియు D మాత్రమే (4) C మరియు D మాత్రమే

73. Arrange the following types of renewable energy in ascending order based on percentage of installed capacity of each type in total renewable energy installed capacity in Telangana as of 30-06-2024 (as per Telangana Socio Economic Outlook, 2024) :
A. Small hydro power
B. Solar energy
C. Wind energy
D. Bio power

Choose the **correct** answer :
(1) A, C, D, B (2) A, C, B, D (3) C, B, D, A (4) A, B, C, D

30-06-2024 నాటికి తెలంగాణలోని మొత్తం పునరుత్పాదక ఇంధన స్థాపిత శక్తిలో క్రింది ప్రతి పునరుత్పాదక రకం స్థాపిత శక్తి శాతం ఆధారంగా వాటిని ఆరోహణ క్రమంలో అమర్చుము (తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం, 2024 ప్రకారం) :
A. చిన్న జల పునరుత్పాదక రకం
B. సౌర శక్తి
C. పవన విద్యుత్
D. బయోఇంధనం

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A, C, D, B (2) A, C, B, D (3) C, B, D, A (4) A, B, C, D

74. Consider the following on the basis of 2011 population census :

**Assertion A :** The density of population in Telangana was more than three hundred.

**Reason R :** Mulugu district has the lowest density of population among all the districts in Telangana.

Choose the correct answer :

(1) **A** is true and **R** is true. But **R** is not the correct explanation for **A**.

(2) **A** is true but **R** is false.

(3) **A** is false but **R** is true.

(4) **A** is true and **R** is true. **R** is the correct explanation for **A**.

2011 జనాభా లెక్కల ప్రకారం, క్రింది వాటిని పరిగణింపుము :

**ప్రతిపాదన A :** తెలంగాణలో జనసాంద్రత మూడు వందల కంటే ఎక్కువగా ఉంది.

**కారణం R :** తెలంగాణలోని అన్ని జిల్లాలలోకి ములుగు జిల్లాలో జనసాంద్రత తక్కువగా ఉంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం కాదు.

(2) **A** ఒప్పు కాని **R** తప్పు.

(3) **A** తప్పు కాని **R** ఒప్పు.

(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన కారణం.

75. The Planning Commission of India in its 12$^{th}$ Five Year Plan document categorised Mahabubnagar and Khammam districts in Telangana state as the :

(1) Most hungry districts

(2) Most literate districts

(3) Most industrialised districts

(4) Most developed districts

భారతదేశ ప్రణాళికా సంఘం తన 12వ పంచవర్ష ప్రణాళికా పత్రంలో తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ మరియు ఖమ్మం జిల్లాలను ఏమని వర్గీకరించింది ?

(1) బాగా ఆకలితో ఉన్న జిల్లాలు

(2) బాగా అక్షరాస్యత కలిగిన జిల్లాలు

(3) బాగా పారిశ్రామికీకరణ జరిగిన జిల్లాలు

(4) బాగా అభివృద్ధి చెందిన జిల్లాలు

76. Which of the following statements related to agricultural holdings in Telangana is/are **true** ?

A. In 2010-11, in Adilabad district, small agricultural holdings accounted for more than 1/4 of the total agricultural holdings.

B. In 2010-11, in Medak district, large agricultural holdings accounted for less than 1% of total agricultural holdings.

Choose the **correct** answer :

(1) B only

(2) Both A and B

(3) Neither A nor B

(4) A only

తెలంగాణలో వ్యవసాయ కమతాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. 2010-11 లో, ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం వ్యవసాయ కమతాలలో చిన్న (small) కమతాలు 1/4 వ వంతు కంటే ఎక్కువగా ఉన్నాయి.

B. 2010-11 లో, మెదక్ జిల్లాలో మొత్తం వ్యవసాయ కమతాలలో పెద్ద (large) వ్యవసాయ కమతాల వాటా 1% కంటే తక్కువగా ఉంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే

(2) A మరియు B రెండూ

(3) A మరియు B రెండూ కావు

(4) A మాత్రమే

77. Which of the following statements is/are **true** in relation to the sectoral contribution in Telangana in 2023-24 (advance estimates) at 2011-12 constant prices ?

A. Primary sector has contributed less than 1/5 of gross state value added (GSVA).

B. Agriculture, livestock, forestry and fishing have contributed more than 1/4 of gross state value added (GSVA).

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

2011-12 స్థిర ధరలలో మరియు ముందస్తు అంచనాల ప్రకారం 2023-24 లో తెలంగాణలో రంగాల వారీ తోడ్పాటుకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. స్థూల రాష్ట్ర విలువ మదింపులో ప్రాథమిక రంగం 1/5 కంటే తక్కువ తోడ్పాటునందించింది.

B. వ్యవసాయం, పశు సంపద, అటవీ పెంపకం మరియు చేపల పెంపకం స్థూల రాష్ట్ర విలువ మదింపులో 1/4 కంటే ఎక్కువ తోడ్పాటునందించాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

78. As per 2011 population census, among the following four districts in Telangana, in which district, child (0-6 years) population was relatively more ?

(1) Sangareddy (2) Nalgonda (3) Siddipet (4) Kamareddy

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలోని క్రింద ఇవ్వబడిన నాలుగు జిల్లాలలో, ఏ జిల్లాలో పిల్లల (0-6 సంవత్సరాల వయస్సు) జనాభా సాపేక్షకంగా ఎక్కువగా ఉంది ?

(1) సంగారెడ్డి (2) నల్గొండ (3) సిద్దిపేట (4) కామారెడ్డి

79. As per 2011 population census, which of the following statements related to working population in Telangana is/are **true** ?

A. Working population in Telangana was less than 50% of total population of Telangana.

B. Agricultural labourers constitute around 21% of total population of Telangana.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలో పని చేసే కార్మికులకు/జనాభాకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. తెలంగాణ మొత్తం జనాభాలో పని చేసే జనాభా 50% కంటే తక్కువగా ఉంది.

B. తెలంగాణ మొత్తం జనాభాలో వ్యవసాయ కార్మికులు సుమారు 21% గా ఉన్నారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

80. Which sub-sector has contributed more than one-third to the service sector's gross state value added (GSVA) in 2022-23 (FRE) in Telangana, as per Socio-Economic Outlook 2024, Government of Telangana ?

(1) Transport, storage, communication and services related to broadcasting

(2) Real estate, ownership of dwelling and professional services

(3) Financial services

(4) Trade, repair, hotels and restaurants

తెలంగాణ ప్రభుత్వ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2024 ప్రకారం, 2022-23 (మొదటి సవరించిన అంచనాలు) లో తెలంగాణ యొక్క సేవా రంగ స్థూల రాష్ట్ర విలువ మదింపులో (GSVA) సేవా రంగం యొక్క ఏ ఉప రంగం 1/3 వ వంతుకంటే ఎక్కువ సమకూర్చింది ?

(1) రవాణా, నిల్వ, కమ్యూనికేషన్ మరియు ప్రసార సంబంధ సేవలు

(2) స్థిరాస్థి, నివాస యాజమాన్యం మరియు వృత్తిపరమైన సేవలు

(3) ఆర్థిక సేవలు

(4) వర్తకం, మరమ్మత్తులు, హోటళ్ళు మరియు రెస్టారెంట్లు

81. Which of the following industry related policy decisions was **not** taken in 2014 by the Government of Telangana ?
(1) Telangana State Industrial Development and Entrepreneur Advancement (T-IDEA) Incentive scheme
(2) Telangana State Programme for Rapid Incubation of Dalit Entrepreneurs (T-PRIDE) Incentive scheme
(3) Women Entrepreneurs (WE) Hub
(4) New Industrial Policy Framework for State of Telangana

తెలంగాణ ప్రభుత్వం 2014 లో ఈ క్రింది ఏ పారిశ్రామిక సంబంధిత విధాన నిర్ణయాన్ని **తీసుకోలేదు** ?
(1) తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మరియు ఉద్యమిత్వ పురోగతి (T-IDEA) ప్రోత్సాహక పథకం
(2) దళిత ఉద్యమదారులను త్వరితగతిన తయారు చేసే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (T-PRIDE) ప్రోత్సాహక పథకం
(3) మహిళా ఉద్యమదారుల కేంద్రం
(4) తెలంగాణ రాష్ట్రానికి నూతన పారిశ్రామిక విధానం

82. Match the following corporations established by the Telangana government with respective weaker sections :

| | **Name of the Corporation** | | **Weaker Section** |
|---|---|---|---|
| A. | Santh Seva Lal Corporation | I. | Adivasis |
| B. | Komaram Bheem Corporation | II. | Erukala |
| | | III. | Lambadas |

Choose the **correct** answer :
(1) A-II, B-I (2) A-III, B-I (3) A-III, B-II (4) A-I, B-III

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కింది కార్పోరేషన్లను వాటి బలహీన వర్గాలతో జతపరచుము :

| | **కార్పోరేషన్ పేరు** | | **బలహీన వర్గం** |
|---|---|---|---|
| A. | సంత్ సేవాలాల్ కార్పోరేషన్ | I. | ఆదివాసీలు |
| B. | కొమరమ్ భీమ్ కార్పోరేషన్ | II. | ఎరుకల |
| | | III. | లంబాడాలు |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A-II, B-I (2) A-III, B-I (3) A-III, B-II (4) A-I, B-III

83. Consider the following statements relating to Hyderabad Disaster Response and Assets Monitoring and Prote (HYDRAA/HYDRA) agency :
A. The Telangana government has established an integrated unit for disaster management.
B. Siddipet, Sanga Reddy, Ranga Reddy and Medchal-Malkajgiri districts and Greater Hyderabad Muni Corporation area come under this unit.
C. HYDRA will have separate units for asset protection and disaster management.

Choose the **correct** answer :
(1) A and C only (2) A and B only
(3) B and C only (4) A, B and C

హైదరాబాద్ విపత్తు స్పందన మరియు ఆస్తుల పర్యవేక్షణ మరియు పరిరక్షణ (HYDRAA/HYDRA) ఏజన్సీకి సంబంధించిన వ్యాఖ్యలను పరిగణింపుము :
A. విపత్తుల నిర్వహణ కొరకు తెలంగాణ ప్రభుత్వం ఒక సమీకృత యూనిట్‌ను ఏర్పాటు చేసింది.
B. సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి మరియు మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలు మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేష యూనిట్ పరిధిలోకి వస్తాయి.
C. ఆస్తుల రక్షణకు మరియు విపత్తు నిర్వహణకు హైడ్రాలో ప్రత్యేక యూనిట్‌లు ఉన్నాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు C మాత్రమే (2) A మరియు B మాత్రమే
(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

84. Arrange the following crops in ascending order based on area under each crop in Telangana in 2023-24 (provisional) :

A. Red gram in vanakalam
B. Maize in vanakalam
C. Jowar in yasangi
D. Bengal gram in yasangi

Choose the **correct** answer :

(1) C, D, A, B (2) B, A, C, D (3) A, B, D, C (4) D, C, B, A

2023-24 (తాత్కాలిక) లో తెలంగాణలో క్రింది పంటల క్రింద ఉన్న విస్తీర్ణం ఆధారంగా వాటిని ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. వానా కాలంలో కంది
B. వానా కాలంలో మొక్కజొన్న
C. యాసంగి కాలంలో జొన్న
D. యాసంగి కాలంలో శెనగ (bengal gram)

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) C, D, A, B (2) B, A, C, D (3) A, B, D, C (4) D, C, B, A

85. Which of the following statements is/are **true** in relation to oil palm cultivation in Telangana ?

A. With the goal of diversifying crops and improving farmers' income, the Telangana government is ambitiously promoting oil palm cultivation in the state.
B. The target for 2024-25 includes covering 2 lakh acres under oil palm cultivation.
C. Action plan for 2024-25 to 2028-29 aims to cover 3.5 lakh acres under oil palm cultivation.

Choose the **correct** answer :

(1) B only (2) A only
(3) A and C only (4) A, B and C

తెలంగాణలో పామాయిల్ (oil palm) సాగుకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. పంటల సాగులో వైవిధ్యాన్ని సాధించటం ద్వారా వ్యవసాయదారుల ఆదాయాన్ని మెరుగుపరచే లక్ష్యంతో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుంది.
B. 2024-25 నాటికి రెండు లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు క్రిందికి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
C. 2024-25 నుండి 2028-29 కి సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక 3.5 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు క్రిందకి తీసుకురావాలని ఆశయంగా పెట్టుకుంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

86. As per the Census of Land Holdings, 2021-22, which of the following statements related to land holdings in Telangana is/are **true** (As per Telangana State At A Glance, 2024) ?

A. In Telangana, the marginal holdings account for more than 2/3 of total land holdings.
B. Large holdings account for 1/10 of total land holdings in Telangana.

Choose the **correct** answer :

(1) B only (2) Both A and B (3) Neither A nor B (4) A only

వ్యవసాయ గణన (భూకమతాల లెక్కలు) 2021-22 ప్రకారం తెలంగాణలో భూకమతాలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** (తెలంగాణ స్టేట్ ఎట్ ఎ గ్లాన్స్, 2024 ప్రకారం) ?

A. తెలంగాణలోని మొత్తం భూకమతాలలో ఉపాంత కమతాలు 2/3 కంటే ఎక్కువగా ఉన్నాయి.
B. తెలంగాణలోని మొత్తం భూకమతాలలో పెద్ద (large) కమతాలు 1/10 గా ఉన్నాయి.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ (3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

87. Which of the following statements is / are **correct** with regard to Information Technology (IT) exports in 2022-23, as per Socio Economic Outlook 2024, Govt. of Telangana ?

A. Telangana's IT exports grew by nearly 31.44%.

B. India's IT exports, on an average, grew by about 22.36%.

Choose the **correct** answer :

(1) B only
(2) Both A and B
(3) Neither A nor B
(4) A only

తెలంగాణ ప్రభుత్వ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2024 ప్రకారం, 2022-23 లో సమాచార సాంకేతిక ఎగుమతులకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. తెలంగాణ యొక్క సమాచార సాంకేతిక ఎగుమతులు సుమారు 31.44% పెరిగాయి.

B. భారతదేశ సమాచార సాంకేతిక ఎగుమతులు మొత్తం మీద సగటున సుమారు 22.36% పెరిగాయి.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

88. The growth rate of gross state value added (GSVA) at basic prices of Telangana in 2023-24 (in constant 2011-12 prices and advance estimates) was around :

(1) 5% (2) 7% (3) 12% (4) 8%

తెలంగాణలో 2023-24 లో ఆధార ధరలలో స్థూల రాష్ట్ర విలువ మదింపు వృద్ధి రేటు (2011-12 స్థిర ధరలలో మరియు ముందస్తు అంచనాలు) సుమారుగా :

(1) 5% (2) 7% (3) 12% (4) 8%

89. Which of the following statements are **true** in relation to the shares of allied sectors in agricultural gross state domestic product of Telangana in 2013-14 at 2004-05 constant prices ?

A. The share of crop husbandry sector was more than 50%.

B. The share of livestock was less than 25%.

C. The share of fisheries was around 10%.

Choose the **correct** answer :

(1) B only (2) A only (3) B and C only (4) A, B and C

2013-14 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో (2004-05 స్థిర ధరలలో) వ్యవసాయ అనుబంధ రంగాల వాటాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. పంటల పెంపక రంగం వాటా 50% కంటే ఎక్కువగా ఉంది.

B. పశు సంపద (livestock) వాటా 25% కంటే తక్కువగా ఉంది.

C. మత్స్య సంపద (fisheries) వాటా సుమారు 10% గా ఉంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే (3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

90. Arrange the following age groups of population of Telangana in ascending order based on population size of each age group in 2011 as per the data provided in Telangana Statistical Abstract-2022 :

A. 5 - 9 years B. 10 - 14 years C. 15 - 19 years D. 20 - 24 years

Choose the **correct** answer :

(1) A, C, D, B (2) A, D, B, C (3) D, B, A, C (4) B, C, D, A

తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2022 లో ఇవ్వబడిన దత్తాంశం ప్రకారం, క్రింది జనాభా వయస్సు సమూహాలను, 2011 లో తెలంగాణలో ప్రతి వయస్సు సమూహం యొక్క జనాభా పరిమాణం ఆధారంగా, ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. 5 - 9 సంవత్సరాలు B. 10 - 14 సంవత్సరాలు C. 15 - 19 సంవత్సరాలు D. 20 - 24 సంవత్సరాలు

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, C, D, B (2) A, D, B, C (3) D, B, A, C (4) B, C, D, A

91. Arrange the following in ascending order on the basis of their contribution to industry sector's gross state value added (GSVA) at current prices in 2023-24 (advance estimates) of Telangana, as per Socio Economic Outlook 2024, Government of Telangana :

A. Construction
B. Electricity and utilities
C. Manufacturing
D. Mining and quarrying

Choose the **correct** answer :

(1) B, A, C, D
(2) C, D, B, A
(3) D, A, B, C
(4) B, D, A, C

తెలంగాణ ప్రభుత్వం యొక్క సామాజిక ఆర్థిక ముఖచిత్రం-2024 ప్రకారం, 2023-24 లో తెలంగాణ పారిశ్రామిక రంగం యొక్క ప్రస్తుత ధరలలో స్థూల రాష్ట్ర విలువ మదింపులో క్రింది రంగాల తోడ్పాటు ఆధారంగా, ఈ రంగాలను ఆరోహణ క్రమంలో అమర్చుము.

A. నిర్మాణ రంగం
B. విద్యుత్ మరియు ఉపయోగాలు
C. తయారీ రంగం
D. గనులు మరియు తవ్వకాలు

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, C, D
(2) C, D, B, A
(3) D, A, B, C
(4) B, D, A, C

92. Justice Bhargava Committee was appointed in 1969 (in relation to Telangana) for which of the following ?

(1) To suggest methods to allocate more funds to backward districts in Telangana
(2) To estimate the fiscal deficit of Telangana
(3) To calculate the surplus funds of Telangana
(4) To suggest modalities for transfer of resources from central government to Telangana

తెలంగాణకు సంబంధించి జస్టిస్ భార్గవ కమిటీని 1969 లో ఏ ఉద్దేశం కోసం నియమించారు ?

(1) తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఎక్కువ నిధుల కేటాయింపుకు అనుసరించవలసిన పద్ధతులను సూచించటానికి
(2) తెలంగాణ యొక్క ద్రవ్య లోటును అంచనా వేయటానికి
(3) తెలంగాణ యొక్క మిగులు నిధులను లెక్కించటానికి
(4) కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణకు వనరుల బదలాయింపుకు చేపట్టవలసిన పద్ధతులను సూచించటానికి

93. Which of the following statements is/are **correct** on irrigation in Telangana as per the Budget Estimates 2024-25 of Government of Telangana ?

A. Major irrigation was allocated more funds under revised estimate for 2023-24 than the budget estimate for 2024-25.
B. In 2023-24, minor irrigation was allocated more funds than major irrigation under revised estimates.

Choose the **correct** answer :

(1) Both A and B
(2) B only
(3) A only
(4) Neither A nor B

తెలంగాణ ప్రభుత్వం యొక్క 2024-25 బడ్జెట్ అంచనాల ప్రకారం, నీటి పారుదలకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. 2023-24 కు సవరించిన అంచనాలలో, 2024-25 బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా భారీ నీటి పారుదలకు కేటాయించటం జరిగింది.
B. 2023-24 కు సవరించిన అంచనాల ప్రకారం, భారీ నీటి పారుదల కంటే ఎక్కువగా చిన్న నీటి పారుదలకు నిధులను కేటాయించటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B రెండూ
(2) B మాత్రమే
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ కావు

94. Match the following expenditure categories with proposed budget for each category in the Telangana state budget for the financial year 2024-25 :

| | Expenditure Category | | Budget Proposed |
|---|---|---|---|
| A. | Capital expenditure | I. | Rs. 2.91 lakh crore |
| B. | Revenue expenditure | II. | Rs. 2.21 lakh crore |
| C. | Total expenditure | III. | Rs. 1.31 lakh crore |
| | | IV. | Rs. 0.33 lakh crore |

Choose the correct answer :

(1) A-III, B-II, C-IV (2) A-IV, B-I, C-II (3) A-II, B-III, C-I (4) A-IV, B-II, C-I

2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లోని వ్యయ తరగతులను వాటికి ప్రతిపాదించిన వ్యయంతో జతపరచుము :

| | వ్యయ తరగతి | | ప్రతిపాదించిన బడ్జెట్ |
|---|---|---|---|
| A. | మూలధన వ్యయం | I. | 2.91 లక్షల కోట్ల రూపాయలు |
| B. | రెవెన్యూ వ్యయం | II. | 2.21 లక్షల కోట్ల రూపాయలు |
| C. | మొత్తం వ్యయం | III. | 1.31 లక్షల కోట్ల రూపాయలు |
| | | IV. | 0.33 లక్షల కోట్ల రూపాయలు |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-III, B-II, C-IV (2) A-IV, B-I, C-II (3) A-II, B-III, C-I (4) A-IV, B-II, C-I

95. Which of the following are the educational schemes introduced by the Government of Telangana ?

A. Amma Adarsha Patashala (AAP)
B. Prof. Jayashankar Badi Bata
C. Society for Telangana Network (SoFTNET)
D. Advance Technology Centres (ATCs)

Choose the correct answer :

(1) A, B, C and D (2) B and D only
(3) A and C only (4) A, B and C only

క్రింది వాటిలో ఏవి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా పథకాలు ?

A. అమ్మ ఆదర్శ పాఠశాల
B. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట
C. సొసైటీ ఫర్ తెలంగాణ నెట్‌వర్క్ (SoFTNET)
D. ఎడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ATCs)

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C మరియు D (2) B మరియు D మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

96. Which of the following areas in Telangana are identified for eco-tourism in the Telangana Budget 2024-25 ?

A. Amrabad tiger reserve B. Bogatha waterfalls C. Kanakagiri in Karimnagar
D. Kinnerasani in Kothagudem E. Kuntala waterfalls

Choose the correct answer :

(1) A, B, D and E only (2) B, C and E only
(3) A, C and D only (4) A, D and E only

తెలంగాణలోని క్రింది ఏ ప్రదేశాలను తెలంగాణ బడ్జెట్ 2024-25 లో పర్యావరణ పర్యాటక ప్రదేశాలుగా గుర్తించారు ?

A. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ B. బొగత జలపాతాలు C. కరీంనగర్‌లోని కనకగిరి
D. కొత్తగూడెంలోని కిన్నరసాని E. కుంటాల జలపాతాలు

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, D మరియు E మాత్రమే (2) B, C మరియు E మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే (4) A, D మరియు E మాత్రమే

97. As per 2011 population census, among the following four districts in Telangana, in which district, the percentage of urban population to its total population was relatively less ?

(1) Rajanna Sircilla (2) Mahabubnagar (3) Karimnagar (4) Mancherial

2011 జనాభా లెక్కల ప్రకారం, క్రింద ఇవ్వబడిన తెలంగాణలోని నాలుగు జిల్లాలలో ఏ జిల్లాలో ఆ జిల్లా మొత్తం జనాభాలో పట్టణ జనాభా శాతం సాపేక్షకంగా తక్కువగా ఉంది ?

(1) రాజన్న సిరిసిల్ల (2) మహబూబ్‌నగర్ (3) కరీంనగర్ (4) మంచిర్యాల

98. Which of the following statements about Indiramma Indlu (housing) scheme of Telangana government is **correct** ?
(1) Other eligible beneficiaries will be provided Rs. 4.20 lakhs for the construction of houses.
(2) These houses will be of 400 sq.ft. with RCC roofing, kitchen and toilet.
(3) The government proposes to construct a total of 8,000 houses in each constituency by March 31, 2026.
(4) Under this scheme, financial assistance of Rs. 5 lakhs will be provided to the SC and ST beneficiaries for the construction of houses.

తెలంగాణ ప్రభుత్వం యొక్క ఇందిరమ్మ ఇండ్లు (హౌసింగ్) పథకానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది **ఒప్పు** ?
(1) అర్హత కలిగిన ఇతర లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కొరకు 4.20 లక్షల రూపాయలు అందించటం జరుగుతుంది.
(2) ఆర్‌సిసి పైకప్పు (roof) తో వంట గది మరియు మరుగుదొడ్డితో కూడిన ఈ ఇళ్లు 400 చదరపు అడుగులు ఉంటాయి.
(3) 2026 మార్చి 31 నాటికి ప్రతి నియోజక వర్గంలో మొత్తం 8,000 ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వ ప్రతిపాదన.
(4) షెడ్యూల్డ్ కూలాలు మరియు షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరుగుతుంది.

99. Which of the following are **correct** with regard to the skill university being established by the Government of Telangana ?
A. It is named as 'Telangana Skill University for Excellence'.
B. It is established in Mahabubnagar district.
C. It is decided to offer certificate, diploma and degree courses.

Choose the **correct** answer :
(1) A and B only (2) C only
(3) B and C only (4) A, B and C

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నైపుణ్య విశ్వవిద్యాలయానికి సంబంధించి కింది వాటిలో ఏవి **సరైనవి** ?
A. దానికి 'తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ ఫర్ ఎక్సలెన్స్' అని నామకరణం చేసారు.
B. దానిని మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నారు.
C. అది సర్టిఫికెట్, డిప్లొమా మరియు డిగ్రీ కోర్సులను అందించాలని నిర్ణయించారు.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే (2) C మాత్రమే
(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

100. During 2014-15 to 2023-24, the debt service burden of Telangana state (within budget) has grown at an annual average rate of about :
(1) 16% (2) 19% (3) 22% (4) 12%

2014-15 నుండి 2023-24 మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్ర ఋణ సేవా భారం (బడ్జెట్ లోపల) యొక్క సంవత్సరిక సగటు పెరుగుదల రేటు సుమారుగా :
(1) 16% (2) 19% (3) 22% (4) 12%

101. Which of the following statements are **true** in relation to the control of environmental pollution ?
A. By enacting and implementing laws, government can directly protect the environment.
B. By using Safe Maximum Standards, critical natural resources are protected from extinction.

Choose the **correct** answer :
(1) B only (2) A and B both
(3) Neither A nor B (4) A only

పర్యావరణ కాలుష్యం నియంత్రణకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?
A. ప్రభుత్వం చట్టాలు చేయటం మరియు అమలు పరచటం ద్వారా పర్యావరణాన్ని ప్రత్యక్షంగా పరిరక్షించవచ్చు.
B. సురక్షిత గరిష్ఠ ప్రమాణాలు అనే పద్ధతిని ఉపయోగించి కీలకమైన సహజ వనరులు అంతరించి పోకుండా కాపాడటం జరుగుతుంది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మాత్రమే (2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

102. Which of the following statements related to the concept of economic growth is/are **true** ?
A. Year to year increase in gross domestic product (GDP) indicates economic growth.
B. Economic growth is an objective concept where in we can measure it.
Choose the **correct** answer :
(1) B only
(2) A and B both
(3) Neither A nor B
(4) A only

ఆర్థిక వృద్ధి భావనకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?
A. ఒక సంవత్సరం నుండి ఇంకొక సంవత్సరానికి స్థూల దేశీయోత్పత్తిలో (GDP) వచ్చే పెరుగుదల ఆర్థిక వృద్ధిని సూచిస్తుంది.
B. ఆర్థిక వృద్ధి అనేది పరాశ్రయ (objective) భావన. దీనిని కొలవటానికి వీలుంటుంది.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

103. Consider the following :
**Assertion A :** Technological backwardness is one of the features of underdeveloped countries.
**Reason R :** High level of capital formation in underdeveloped countries failed to solve the problem of technological backwardness in these countries.
Choose the **correct** answer :
(1) **A** is true and **R** is true. But **R** is not the correct explanation for **A**.
(2) **A** is true but **R** is false.
(3) **A** is false but **R** is true.
(4) **A** is true and **R** is true. **R** is the correct explanation for **A**.

క్రింది వాటిని పరిగణింపుము :
**ప్రతిపాదన A :** సాంకేతిక వెనుకబాటుతనం అనేది అల్పాభివృద్ధి చెందిన దేశాల ఒక లక్షణం.
**కారణం R :** అల్పాభివృద్ధి చెందిన దేశాలలో ఉన్న ఎక్కువ స్థాయి మూలధన సంచయనం, ఈ దేశాలలోని సాంకేతిక వెనుకబాటుతనం సమస్యను పరిష్కరించలేకపోయింది.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. కాని **A** కు **R** సరైన వివరణ కాదు.
(2) **A** ఒప్పు కాని **R** తప్పు.
(3) **A** తప్పు కాని **R** ఒప్పు.
(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన వివరణ.

104. Which of the following governmental portals is related to land acquisition for highways ?
(1) Bhoomi Aadigrahan
(2) National Highways of India
(3) Highways land acquisition
(4) Bhoomi Rashi

కింది వాటిలో ఏది హైవేల కోసం భూసేకరణకు సంబంధించిన ప్రభుత్వ పోర్టల్ ?
(1) భూమి ఆదిగ్రహణ్
(2) భారత జాతీయ రహదారులు
(3) హైవేస్ ల్యాండ్ అక్విజిషన్
(4) భూమి రాశి

105. Which of the following statements related to 2011 census data on migration in India is/are **correct** ?
A. Around 4.80 crore people migrated to other states in search of jobs.
B. Around 79 lakh people migrated to Maharashtra from other states/union territories.
Choose the **correct** answer :
(1) Both A and B
(2) B only
(3) A only
(4) Neither A nor B

భారతదేశంలోని వలసలపై 2011 జనాభా గణాంకాలకు సంబంధించిన కింది వ్యాఖ్యలలో ఏది/వి **సరైనది/వి** ?
A. దాదాపు 4.80 కోట్ల మంది ప్రజలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళారు.
B. దాదాపు 79 లక్షల మంది ఇతర రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలనుండి మహారాష్ట్రలోకి వలస వచ్చారు.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B రెండూ
(2) B మాత్రమే
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ కావు

106. The Rights of Persons with Disabilities Act, 2016 provides that the appropriate government shall ensure that the persons with disabilities (PWD) enjoy :

A. Right to equality
B. Life with dignity
C. Respect for his/her own integrity equally with others

Choose the **correct** answer :

(1) B and C only
(2) C only
(3) A, B and C
(4) A and B only

దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ద్వారా ప్రభుత్వం కింది వాటిలో వేటిని దివ్యాంగులు అనుభవించేలా/ఆనందించేలా హామీ ఇస్తుంది :

A. సమానత్వపు హక్కు
B. గౌరవప్రదమైన జీవితం (గౌరవంగా జీవించడం)
C. ఇతరులతో సమానంగా తన స్వంత సమగ్రతను గౌరవించడం

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే
(2) C మాత్రమే
(3) A, B మరియు C
(4) A మరియు B మాత్రమే

107. As per the "Prohibition of Employment as Manual Scavengers and their Rehabilitation Act", when is the manual scavenging prohibited in India ?

(1) December 2013
(2) June 2015
(3) January 2016
(4) May 2013

"మాన్యువల్ స్కావెంజర్స్‌గా ఉపాధిని నిషేధించడం మరియు వారి పునరావాస చట్టం" ప్రకారం, భారతదేశంలో మాన్యువల్ స్కావెంజింగ్ ఎప్పుడు నిషేదించబడింది ?

(1) డిసెంబర్ 2013
(2) జూన్ 2015
(3) జనవరి 2016
(4) మే 2013

108. Which of the following terms captures a situation where migrants maintain their rural base and migrate periodically to urban ?

(1) Seasonal migration
(2) Circular migration
(3) Dislocatory migration
(4) Translocatory migration

వలసదారులు తమ గ్రామీణ స్థావరాన్ని కొనసాగించి, కాలానుగుణంగా పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళే పరిస్థితిని కింది వాటిలో ఏది తెలియజేస్తుంది ?

(1) రుతువారీ (సీజనల్) వలస
(2) చక్రీయ వలస
(3) డిస్‌లొకేటరీ వలస
(4) ట్రాన్స్‌లొకేటరీ వలస

109. Which of the following statements related to environmental pollution are **true** ?

A. Acid rain is one of the most dangerous forms of environmental pollution.
B. Global warming problem is due to increase in environmental pollution level in atmosphere.
C. Due to rise in pollution levels in environment, ozone layer depletion is taking place over time.

Choose the **correct** answer :

(1) B and C only
(2) A and B only
(3) A, B and C
(4) A and C only

పర్యావరణ కాలుష్యానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఆమ్ల వర్షం అనేది అతి ప్రమాదకరమైన పర్యావరణ కాలుష్యం యొక్క ఒక రకం.
B. వాతావరణం (atmosphere) లో పర్యావరణ కాలుష్యం స్థాయి పెరగటం మూలంగా భూతాపం సమస్య ఎదురవుతుంది.
C. పర్యావరణంలో కాలుష్యం స్థాయి పెరగటం మూలంగా, కాలం గడిచే కొద్దీ ఓజోన్ పొర క్షీణిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) A, B మరియు C
(4) A మరియు C మాత్రమే

110. Under which schedule of the Constitution of India, urban planning is the function of urban local bodies/urban development authorities ?

(1) 11th Schedule (2) 10th Schedule (3) 8th Schedule (4) 12th Schedule

భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్ ప్రకారం, పట్టణ ప్రణాళిక అనేది పట్టణ స్థానిక సంస్థల/పట్టణాభివృద్ధి సంస్థల విధి ?

(1) 11వ షెడ్యూల్ (2) 10వ షెడ్యూల్ (3) 8వ షెడ్యూల్ (4) 12వ షెడ్యూల్

111. As per the Tenth Five Year Plan, Vol. I, Planning Commission, match the following poverty categories with their poverty ratios for the year 1999-2000.

| | Poverty category | | Poverty ratio |
|---|---|---|---|
| A. | Rural Poverty | I. | 23.6 |
| B. | Urban Poverty | II. | 24.6 |
| C. | Combined Poverty | III. | 26.1 |
| | | IV. | 27.1 |

Choose the correct pairs :

(1) A-IV, B-I, C-III (2) A-I, B-II, C-III

(3) A-IV, B-II, C-I (4) A-III, B-I, C-II

పదవ పంచవర్ష ప్రణాళిక, వాల్యూమ్–I, ప్రణాళిక సంఘం ప్రకారం, కింది పేదరిక తరగతులను 1999-2000 సంవత్సరానికి వాటి పేదరిక నిష్పత్తులతో జతపరుచుము :

| | పేదరిక తరగతి | | పేదరిక నిష్పత్తి |
|---|---|---|---|
| A. | గ్రామీణ పేదరికం | I. | 23.6 |
| B. | పట్టణ పేదరికం | II. | 24.6 |
| C. | ఉమ్మడి (కంబైండ్) పేదరికం | III. | 26.1 |
| | | IV. | 27.1 |

సరైన జతలను ఎంపిక చేయుము :

(1) A-IV, B-I, C-III (2) A-I, B-II, C-III

(3) A-IV, B-II, C-I (4) A-III, B-I, C-II

112. Articles 25 to 28 of the Indian Constitution indicate which of the following ?

(1) Freedom of religion (2) Equality before law

(3) Affirmative action (4) Freedom of speech

భారత రాజ్యాంగంలోని 25 నుండి 28 వరకు ఉన్న అధికరణలు కింది వాటిలో దేనిని సూచిస్తుంది ?

(1) మత స్వేచ్ఛ (2) చట్టం ముందు సమానత్వం

(3) నిశ్చయాత్మక చర్య (4) వాక్ స్వాతంత్ర్యం

113. Which of the following statements about 'Pey Jal Survekshan' (PJS) is/are correct ?

A. It is launched as part of AMRUT 2.0 mission.

B. It intends to encourage healthy competition among gram panchayats in the quality, quantity and coverage of water supply.

Choose the correct answer :

(1) B only (2) Both A and B

(3) Neither A nor B (4) A only

'పే జల్ సర్వేక్షణ్‌కు' సంబంధించిన కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

A. దీనిని అమృత్ 2.0 (AMRUT 2.0) మిషన్‌లో భాగంగా ప్రారంభించారు.

B. నీటి సరఫరా నాణ్యత, పరిమాణం మరియు కవరేజిలో గ్రామ పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సాహించాలని ఇది ఉద్దేశించింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ

(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

114. Match the following mortality indicators with their rates (per 1000 live births) in India in 2020 as per the Economic Survey 2022-23 :

| | Mortality Indicator | | Rate |
|---|---|---|---|
| A. | Infant mortality rate | I. | 20 |
| B. | Neonatal mortality rate | II. | 28 |
| | | III. | 32 |

Choose the **correct** pairs :

(1) A-III, B-I (2) A-II, B-III (3) A-I, B-II (4) A-II, B-I

2022-23 ఆర్థిక సర్వే ప్రకారం, 2020 లో భారతదేశంలోని క్రింది మరణాల సూచికలను వాటి రేట్లతో (ప్రతి వెయ్యి సజీవ జననాలకు) జతపర్చండి :

| | మరణాల సూచిక | | రేటు |
|---|---|---|---|
| A. | శిశు మరణాల రేటు | I. | 20 |
| B. | నవజాత శిశు మరణాల రేటు | II. | 28 |
| | | III. | 32 |

**సరైన** జతలను ఎంపిక చేయుము :

(1) A-III, B-I (2) A-II, B-III (3) A-I, B-II (4) A-II, B-I

115. Which one of the following measures generally addresses the problem of income inequalities to a certain extent in India ?

(1) Subsidies to large industrialists
(2) Removing social security measures
(3) Relaxing control over monopolies
(4) Progressive income tax policy

ఈ క్రింది చర్యలలో ఏది భారతదేశంలో ఆదాయ అసమానతల సమస్యను కొంత మేర పరిష్కరిస్తుంది ?

(1) పెద్ద పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు ఇవ్వటం
(2) సాంఘిక భద్రతా చర్యలను ఉపసంహరించటం
(3) ఏకస్వామ్యాలపై నియంత్రణలను సడలించడం
(4) పురోగామి ఆదాయపు పన్ను విధానం

116. Which one of the following concepts of unemployment determines the usual activity status of a person in terms of employed or unemployed or outside the labour force ?

(1) Current daily status
(2) Current monthly usual status
(3) Usual status
(4) Current weekly status

ఈ క్రింది ఏ నిరుద్యోగితా భావన ఒక వ్యక్తి ఉద్యోగా, నిరుద్యోగా లేక కార్మిక శక్తికి బయట ఉన్నాడా అనే సాధారణ పని స్థాయిని తెలియ జేస్తుంది ?

(1) ప్రస్తుత రోజువారీ స్థాయి
(2) ప్రస్తుత నెలవారీ సాధారణ స్థాయి
(3) సాధారణ స్థాయి
(4) ప్రస్తుత వార స్థాయి (status)

117. Which of the following statements related to New Human Development Index of United Nations Development Programme (UNDP) is/are **true** ?

A. It is a geometric mean of three indices used for the construction of Human Development Index.
B. New Human Development Index is introduced by the United Nations Development Programme after Covid-2019.

Choose the **correct** answer :

(1) B only
(2) A and B both
(3) Neither A nor B
(4) A only

ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం యొక్క నూతన మానవ అభివృద్ధి సూచికకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. మానవ అభివృద్ధి సూచిక నిర్మితి కొరకు ఉపయోగించిన మూడు సూచికల యొక్క గుణమధ్యమం (geometric mean) నూతన మానవ అభివృద్ధి సూచిక.
B. కోవిడ్-2019 తర్వాత ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం (UNDP) నూతన మానవ అభివృద్ధి సూచీని ప్రవేశపెట్టింది.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

118. Which of the following is a non-economic factor that hinders economic development ?
(1) Monopolistic practices (2) Social and cultural factors
(3) Price rigidity factors (4) Market imperfections
ఈ క్రింది ఏ ఆర్థికేతర కారకం ఆర్థికాభివృద్ధిని ఆటంక పరుస్తుంది ?
(1) గుత్తాధిపత్య పద్ధతులు (2) సాంఘిక మరియు సాంస్కృతిక కారకాలు
(3) ధర దృఢత్వ కారకాలు (4) మార్కెట్ అసంపూర్ణతలు

119. Arrange the following welfare programmes in India in chronological order based on their launching years :
A. Jawahar Rozgar Yojana
B. Integrated Rural Development Programme
C. Swarna Jayanti Gram Swarojgar Yojana
D. Swarna Jayanti Shahari Rozgar Yojana
Choose the correct answer :
(1) D, A, B, C (2) A, B, C, D (3) B, A, D, C (4) C, B, A, D
క్రింది సంక్షేమ పథకాలను వాటిని ప్రారంభించిన సంవత్సరం ఆధారంగా కాలక్రమానుసారం అమర్చుము :
A. జవహర్ రోజ్‌గార్ యోజన
B. సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం
C. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన
D. స్వర్ణ జయంతి షెహరీ రోజ్‌గార్ యోజన
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) D, A, B, C (2) A, B, C, D (3) B, A, D, C (4) C, B, A, D

120. Match the following environmental acts with their year of enactment :

| Environment Related Acts | | Year of Enactment |
|---|---|---|
| A. The Environment Protection Act | I. | 1972 |
| B. The Water (Prevention and Control of Pollution) Act | II. | 1981 |
| C. The Air (Prevention and Control of Pollution) Act | III. | 1974 |
| D. The Wild Life Protection Act | IV. | 1986 |

Choose the correct answer :
(1) A-I, B-II, C-IV, D-III (2) A-IV, B-III, C-II, D-I
(3) A-IV, B-III, C-I, D-II (4) A-I, B-II, C-III, D-IV
క్రింది పర్యావరణ చట్టాలను అవి శాసన రూపం దాల్చిన (enact) సంవత్సరముతో జతపరచుము.

| పర్యావరణ సంబంధ చట్టం | | శాసనరూపం దాల్చిన సంవత్సరం |
|---|---|---|
| A. పర్యావరణ పరిరక్షణ చట్టం | I. | 1972 |
| B. నీటి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం | II. | 1981 |
| C. గాలి (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చటం | III. | 1974 |
| D. వన్య ప్రాణుల రక్షణ చట్టం | IV. | 1986 |

సరియైన జవాబును ఎన్నుకోండి.
(1) A-I, B-II, C-IV, D-III (2) A-IV, B-III, C-II, D-I
(3) A-IV, B-III, C-I, D-II (4) A-I, B-II, C-III, D-IV

121. Arrange the following years in ascending order based on India's Human Development Index value in each year :
A. 2019 B. 2021 C. 2022
Choose the correct answer :
(1) A, B, C (2) B, A, C (3) A, C, B (4) B, C, A
క్రింది సంవత్సరాలను, ఆ సంవత్సరాలలో భారతదేశ మానవ అభివృద్ధి సూచిక విలువ ఆధారంగా ఆరోహణ క్రమంలో అమర్చుము :
A. 2019 B. 2021 C. 2022
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A, B, C (2) B, A, C (3) A, C, B (4) B, C, A

122. Which of the following elements capture the 3C approach as part of Aspirational Districts Programme (ADP) of Government of India ?

A. Converge across levels of government

B. Corporate social responsibility

C. Competition among states and districts

D. Collaboration between civil society and government

Choose the **correct** answer :

(1) A, B and D only

(2) A, C and D only

(3) B, C and D only

(4) A, B and C only

భారత ప్రభుత్వ ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రాం (ఆకాంక్ష జిల్లా పథకం–ADP) లో భాగంగా 3C విధానాన్ని కింది వాటిలో ఏ అంశాలు సంగ్రహిస్తాయి ?

A. ప్రభుత్వ స్థాయిల మధ్య కలయిక

B. కార్పోరేట్ సామాజిక బాధ్యత

C. రాష్ట్రాలు, జిల్లాల మధ్య పోటీ

D. పౌర సమాజం మరియు ప్రభుత్వం మధ్య సహకారం

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు D మాత్రమే

(2) A, C మరియు D మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే

(4) A, B మరియు C మాత్రమే

123. Match the following dam/projects with their respective states :

| | **Name of the Dam/Project** | | **State** |
|---|---|---|---|
| A. | Rengali Dam | I. | Gujarat |
| B. | Ukai Dam | II. | Maharashtra |
| C. | Bargi Project | III. | Odisha |
| | | IV. | Madhya Pradesh |

Choose the **correct** answer :

(1) A-III, B-II, C-I (2) A-III, B-I, C-IV (3) A-II, B-III, C-IV (4) A-IV, B-I, C-III

కింది డ్యామ్/ప్రాజెక్టులను వాటి సంబంధిత రాష్ట్రాలతో జతపరచండి.

| | **డ్యామ్/ప్రాజెక్టు పేరు** | | **రాష్ట్రం** |
|---|---|---|---|
| A. | రెంగాలి డ్యామ్ | I. | గుజరాత్ |
| B. | ఉకాయి డ్యామ్ | II. | మహారాష్ట్ర |
| C. | బర్గి ప్రాజెక్టు | III. | ఒడిషా |
| | | IV. | మధ్యప్రదేశ్ |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-III, B-II, C-I (2) A-III, B-I, C-IV (3) A-II, B-III, C-IV (4) A-IV, B-I, C-III

124. Which of the following are the social security welfare schemes introduced by the Government of India ?

A. Atal Pension Yojana (APY)

B. Pradhan Mantri Jeevan Jyoti Yojana (PMJJY)

C. Pradhan Mantri Suraksha Bima Yojana (PMSBY)

Choose the **correct** answer :

(1) A and C only

(2) B and C only

(3) A, B and C

(4) A and B only

క్రింది వాటిలో ఏవి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకాలు ?

A. అటల్ పెన్షన్ యోజన (APY)

B. ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన (PMJJY)

C. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (PMSBY)

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే

(2) B మరియు C మాత్రమే

(3) A, B మరియు C

(4) A మరియు B మాత్రమే

125. Which of the following is/are the highlights of the revised 'National Rehabilitation and Resettlement Policy, 2007' of the Government of India ?
A. Land for land as compensation, if possible
B. Principle of rehabilitation before displacement
C. Policy covers all cases of voluntary displacement
Choose the correct answer :
(1) A and B only (2) A and C only
(3) B only (4) A, B and C

కింది వాటిలో భారత ప్రభుత్వంచే సవరించబడిన 'జాతీయ రిహాబిలిటేషన్ మరియు పునరావాస విధానం 2007' యొక్క ముఖ్యాంశం(లు) ఏది/ఏవి ?
A. వీలైతే భూమికి భూమిని పరిహారంగా ఇవ్వడం
B. స్థానభ్రంశంకు ముందు పునరావాస నియమం
C. స్వచ్ఛంద స్థానభ్రంశం యొక్క అన్ని కేసులను ఈ విధానం కవర్ చేస్తుంది
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే
(3) B మాత్రమే (4) A, B మరియు C

126. Which of the following are the salient features of National Educational Policy, 2020 ?
A. New curricular and pedagogical structure (5+3+3+4).
B. Equitable and inclusive education.
C. Increasing gross enrolment ratio (GER) in higher education to 60%.
D. Light but tight regulation.
Choose the correct answer :
(1) A, B and C only (2) B, C and D only
(3) A and D only (4) A, B and D only

కింది వాటిలో 'జాతీయ విద్యా విధానం 2020' యొక్క ముఖ్య లక్షణాలు ఏవి ?
A. కొత్త పాఠ్యాంశాలు మరియు బోధనా నిర్మాణం (5+3+3+4)
B. సమానమైన మరియు సమ్మిళిత విద్య
C. ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తిని 60% కి పెంచడం
D. తేలిక పాటి కానీ గట్టి నియంత్రణ
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A, B మరియు C మాత్రమే (2) B, C మరియు D మాత్రమే
(3) A మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

127. Which of the following statements is/are **true** in relation to the environment ?
A. Kenneth Boulding, by observing the problems of degradation and pollution of environment globally, called the Earth as 'a plundered planet'.
B. The environment encompasses all the biotic and abiotic elements on the planet earth.
C. Environment has physical and biological dimensions only.
Choose the **correct** answer :
(1) A and B only (2) B only
(3) A, B and C (4) B and C only

పర్యావరణానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?
A. ప్రపంచ మొత్తం మీద కనిపిస్తున్న పర్యావరణ క్షీణత మరియు పర్యావరణ కాలుష్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని కెన్నిత్ బౌల్డింగ్ భూమిని 'దోచి వేయబడిన గ్రహం' అని వివరించాడు.
B. భూగ్రహంపై జీవం ఉన్న మరియు జీవం లేనటువంటి అంశాల సమాహారమే పర్యావరణం.
C. పర్యావరణం భౌతిక మరియు జీవ సంబంధ కోణాలను మాత్రమే కలిగి ఉంటుంది.
**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే (2) B మాత్రమే
(3) A, B మరియు C (4) B మరియు C మాత్రమే

128. Consider the following in relation to forest policies in India.

**Assertion A :** The first edition of National Forest Policy in India came into effect in 1948.

**Reason R :** The aim of the National Forest Policy that came into effect in 1980s was to maintain environmental stability through preservation and restoration of ecological balance.

Choose the **correct** answer :

(1) **A** is true and **R** is true. But **R** is not the correct explanation for **A**.

(2) **A** is true but **R** is false.

(3) **A** is false but **R** is true.

(4) **A** is true and **R** is true. **R** is the correct explanation for **A**.

భారతదేశంలో అటవీ విధానానికి సంబంధించిన క్రింది వాటిని పరిగణింపుము.

**ప్రతిపాదన A :** భారతదేశంలో మొదటి జాతీయ అటవీ విధానం 1948 లో అమలులోకి వచ్చింది.

**కారణం R :** పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా చూస్తూ, పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరించటం ద్వారా పర్యావరణ సుస్థిరతను కాపాడటం 1980 లలో అమలులోకి వచ్చిన జాతీయ అటవీ విధానం యొక్క ఉద్దేశం.

**సరియైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. కాని **A** కు **R** సరైన వివరణ కాదు.

(2) **A** ఒప్పు కాని **R** తప్పు.

(3) **A** తప్పు కాని **R** ఒప్పు.

(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన వివరణ.

**129.** The Government of India made some changes in the Constitution of India relating to education sector. In this context, match the following acts with their enactment years :

| | **Act** | | **Year** |
|---|---|---|---|
| A. | Right to Education Act | I. | 1976 |
| B. | The Constitution (Forty-second Amendment) Act | II. | 1989 |
| C. | The Constitution (Eighty-sixth Amendment) Act | III. | 2002 |
| | | IV. | 2009 |

Choose the **correct** pairs :

(1) A-III, B-I, C-IV (2) A-IV, B-II, C-I (3) A-II, B-IV, C-III (4) A-IV, B-I, C-III

భారత ప్రభుత్వం విద్యా రంగానికి సంబంధించి భారత రాజ్యాంగంలో కొన్ని మార్పులు చేసింది. ఈ సందర్భంలో కింది చట్టాలను వాటిని చట్టాలు చేసిన సంవత్సరాలతో జతపర్చండి :

| | **చట్టం** | | **సంవత్సరం** |
|---|---|---|---|
| A. | విద్యా హక్కు చట్టం | I. | 1976 |
| B. | రాజ్యాంగ (42వ సవరణ) చట్టం | II. | 1989 |
| C. | రాజ్యాంగ (86వ సవరణ) చట్టం | III. | 2002 |
| | | IV. | 2009 |

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-III, B-I, C-IV (2) A-IV, B-II, C-I (3) A-II, B-IV, C-III (4) A-IV, B-I, C-III

130. Which of the following statements related to the concept of economic development are **true** ?
A. Generally, real national income is considered as the measuring rod of economic development.
B. There is a positive association between the level of real national income and the level of economic development.
C. Continuous increase in real national income in the short period is an essential condition for accelerating economic development.

Choose the **correct** answer :
(1) A and B only (2) A and C only
(3) A, B and C (4) B and C only

ఆర్థికాభివృద్ధి భావనకు సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?
A. వాస్తవిక జాతీయాదాయాన్ని సాధారణంగా ఆర్థికాభివృద్ధి కొలమానంగా ఉపయోగిస్తారు.
B. వాస్తవిక జాతీయాదాయ స్థాయికి మరియు ఆర్థికాభివృద్ధి స్థాయికి మధ్య ధనాత్మక సంబంధం ఉంటుంది.
C. స్వల్పకాలంలో వాస్తవిక జాతీయాదాయంలో క్రమమైన పెరుగుదల అనేది ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికి తప్పనిసరి నిబంధన.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A మరియు B మాత్రమే (2) A మరియు C మాత్రమే
(3) A, B మరియు C (4) B మరియు C మాత్రమే

131. Which of the following statements is/are **true** in relation to Brundtland Commission Report ?
A. This Commission report was published in 1997.
B. This Commission report is also known as 'Our Common Future'.

Choose the **correct** answer :
(1) B only (2) A and B both
(3) Neither A nor B (4) A only

బ్రంట్‌ల్యాండ్ కమిషన్ నివేదికకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?
A. ఈ కమిషన్ నివేదికను 1997 వ సంవత్సరంలో ప్రచురించటం జరిగింది.
B. ఈ కమిషన్ నివేదికను 'మన అందరి భవిష్యత్' అని కూడ చెపుతారు.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మాత్రమే (2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

132. Development that meets the needs of the present generation without compromising the ability of future generations to meet their own needs is called as :
(1) Balanced development (2) Diversified development
(3) Sustainable development (4) Fast development

భవిష్యత్ తరాలు తమ అవసరాలను తీర్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ, ప్రస్తుత తరాల అవసరాలను సంతృప్తి పరచే అభివృద్ధిని ఏమని పిలుస్తారు ?
(1) సంతులిత అభివృద్ధి (2) వైవిధ్య అభివృద్ధి
(3) సుస్థిర అభివృద్ధి (4) వేగవంతమైన అభివృద్ధి

133. Which of the following is one of the core values that serve as a conceptual basis and practical guideline for understanding the inner meaning of development ?
(1) Absence of sovereignty (2) Self-esteem
(3) Lack of freedom (4) Fail to satisfy basic needs

క్రింది వాటిలో ఏ ప్రధాన విలువ (core value) అభివృద్ధి యొక్క అంతర్లీనమైన అర్థాన్ని అవగాహన చేసుకోవటానికి భావనాపరమైన ఆధారంగా మరియు ఆచరణాత్మక సూచనగా ఉపయోగపడుతుంది ?
(1) సార్వభౌమాధికారం లేకపోవటం (2) ఆత్మగౌరవం
(3) స్వేచ్ఛలేక పోవడం (4) ప్రాథమిక అవసరాలను తీర్చుకోలేక పోవటం

134. The target year for the achievement of all sustainable development goals is :
(1) 2030 (2) 2026 (3) 2040 (4) 2047

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అన్నింటినీ ఏ సంవత్సరం వరకు సాధించాల్సి ఉంటుంది ?
(1) 2030 (2) 2026 (3) 2040 (4) 2047

135. Thermal pollution is largely associated with :
(1) Water (2) Soil (3) Noise (4) Air
ఉష్ణ కాలుష్యం ప్రధానంగా దేనితో సంబంధాన్ని కలిగి ఉంటుంది ?
(1) నీరు (2) నేల (3) శబ్దం (4) గాలి

136. 'The Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement' Act came into effect in the year :
(1) 2011 (2) 2014 (3) 2015 (4) 2010
'భూ సేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణ న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు' చట్టం ఏ సంవత్సరంలో అమలులోకి వచ్చింది ?
(1) 2011 (2) 2014 (3) 2015 (4) 2010

137. Match the following years with the title/theme of Human Development Reports (HDRs) published by the United Nations Development Programme in each of the given years :

| | Year | | Title/theme of HDR |
|---|---|---|---|
| A. | 2011 | I. | Human Development for Everyone |
| B. | 2010 | II. | Real Wealth of Nations : Pathways to Human Development |
| C. | 2016 | III. | Work for Human Development |
| D. | 2015 | IV. | Sustainability and Equity : A Better Future for All |

Choose the correct answer :
(1) A-III, B-I, C-IV, D-II
(2) A-IV, B-II, C-I, D-III
(3) A-I, B-IV, C-III, D-II
(4) A-II, B-III, C-I, D-IV

క్రింది సంవత్సరాలను, ఆ సంవత్సరాలలో ఐక్యరాజ్య సమితి అభివృద్ధి పథకం ప్రచురించిన మానవ అభివృద్ధి నివేదిక యొక్క శీర్షిక/ఇతివృత్తం (title/theme) తో జతపరచుము :

| | సంవత్సరం | | మానవ అభివృద్ధి నివేదిక శీర్షిక/ఇతివృత్తం |
|---|---|---|---|
| A. | 2011 | I. | ప్రతి ఒక్కరికి మానవ అభివృద్ధి |
| B. | 2010 | II. | దేశాల వాస్తవిక సంపద : మానవ అభివృద్ధికి మార్గాలు |
| C. | 2016 | III. | మానవ అభివృద్ధి కొరకు పని చేయటం |
| D. | 2015 | IV. | సుస్థిరత మరియు సమత : అందరికి మంచి భవిష్యత్తు |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) A-III, B-I, C-IV, D-II
(2) A-IV, B-II, C-I, D-III
(3) A-I, B-IV, C-III, D-II
(4) A-II, B-III, C-I, D-IV

138. Which of the following statements is/are true in relation to the measurement of income inequalities ?
A. Lorenz curve is used to measure income inequalities.
B. Laffer curve is used to measure absolute income inequality.
Choose the correct answer :
(1) B only
(2) A and B both
(3) Neither A nor B
(4) A only
ఆదాయ అసమానతల కొలతకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. ఆదాయ అసమానతలను కొలవటానికి లోరెంజ్ వక్రరేఖను ఉపయోగిస్తారు.
B. నిరపేక్ష ఆదాయ అసమానత్వాన్ని కొలవటానికి లాఫర్ వక్రరేఖను ఉపయోగిస్తారు.
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

139. Which of the following committees were constituted for the purpose of poverty estimation in India ?
A. Ashok Dalwai Committee B. Rangarajan Committee C. Tendulkar Committee
Choose the correct answer :
(1) B and C only
(2) A and C only
(3) A, B and C
(4) A and B only
ఈ క్రింది కమిటీలలో ఏవి పేదరికం అంచనా కొరకు ఏర్పాటు చేశారు ?
A. అశోక్ దాల్వాయి కమిటీ B. రంగరాజన్ కమిటీ C. టెండూల్కర్ కమిటీ
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B మరియు C మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) A, B మరియు C
(4) A మరియు B మాత్రమే

140. According to the Periodic Labour Force Survey (PLFS) of Key Employment Unemployment Indicators for Jan-Dec 2023, the percentage of unemployed persons in the labour force is known as :

(1) Labour force participation rate (2) Unemployment rate
(3) Unemployment-population ratio (4) Worker-population ratio

ప్రధాన ఉపాధి, నిరుద్యోగ సూచికలు జనవరి–డిసెంబర్ 2023 యొక్క కాలక్రమ శ్రామిక శక్తి సర్వే ప్రకారం, కార్మిక శక్తి (labour force) లో నిరుద్యోగులుగా ఉన్న వ్యక్తుల శాతాన్ని ఏమని పిలుస్తారు ?

(1) పనిలో పాల్గొనే కార్మిక శక్తి రేటు (2) నిరుద్యోగితా రేటు
(3) నిరుద్యోగిత–జనాభా నిష్పత్తి (4) కార్మిక–జనాభా నిష్పత్తి

141. Which of the following statements is/are **true** in relation to 'below poverty line census' in India ?

A. The Ministry of Health and Rural Development of Government of India has been conducting below poverty line census since 2007.

B. Below poverty line census in India conducted in 2002 was based on 16 measurable socio economic factors.

Choose the **correct** answer :

(1) B only (2) A and B both
(3) Neither A nor B (4) A only

భారతదేశంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా లెక్కలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2007 వ సంవత్సరం నుండి దారిద్ర్య రేఖ దిగువన ఉన్న జనాభా లెక్కలను రూపొందిస్తుంది.

B. 2002 లో రూపొందించిన దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా లెక్కలు కొలవగలిగిన 16 సాంఘిక ఆర్థిక కారకాలపై ఆధారపడి ఉన్నాయి.

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు (4) A మాత్రమే

142. First schedule on compensation for land owners as per Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act 2013 does **not** include the following :

(1) Solatium
(2) Value of assets attached to land or building
(3) Subsistence grant for displaced families for a period of one year
(4) Market value of land

'న్యాయమైన నష్ట పరిహారం, పారదర్శకత, భూసేకరణ, రిహాబిలిటేషన్ మరియు పునరావాస చట్టం 2013' లోని మొదటి షెడ్యూల్, కింది వాటిలో దేనిని **కలిగియుండలేదు** ?

(1) భౌతిక గాయం లేదా దెబ్బతిన్న ఆస్తికి చెల్లింపు (solatium)
(2) చట్టంతో జత చేయబడిన ఆస్తుల విలువ లేదా కట్టడముల విలువ
(3) స్థానభ్రంశం చెందిన వారికి సంవత్సర కాలపు జీవన భృతి లేదా జీవనాధార మంజూరు
(4) భూమి మార్కెట్ విలువ

143. Which of the following are stated directly in Sustainable Development Goals ?

A. Noise pollution eradication B. Climate action
C. Sustainable cities and communities D. Himalayan ecosystem E. Life Below Water

Choose the **correct** answer :

(1) B, C and D only (2) A, D and E only
(3) B, C and E only (4) A, B and C only

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో (Sustainable Development Goals) క్రింది వాటిలో ఏవి నేరుగా ప్రస్తావించబడినవి ?

A. శబ్ద కాలుష్య నిర్మూలన B. వాతావరణ చర్య (climate action)
C. స్థిరమైన నగరాలు మరియు సంఘాలు D. హిమాలయ పర్యావరణ వ్యవస్థ E. నీటి క్రింద జీవం

**సరియైన** జవాబును ఎన్నుకోండి :

(1) B, C మరియు D మాత్రమే (2) A, D మరియు E మాత్రమే
(3) B, C మరియు E మాత్రమే (4) A, B మరియు C మాత్రమే

144. Which of the following statements related to the concept of poverty in India are true ?

A. The Planning Commission of India estimated poverty in India in 1997 based on the methodology contained in Lakdawala Committee report on poverty.

B. According to Planning Commission's poverty estimates of 1997, the poverty line was fixed at Rs. 49.09 per capita consumption per month in rural areas and Rs. 56.64 per capita consumption per month in urban areas at 1973-74 prices at national level.

C. In Planning Commission's 1997 estimates of poverty, the poverty line is also defined in terms of per capita daily calorie requirement of 2,400 calories and 2,100 calories in urban and rural areas respectively.

Choose the **correct** answer :

(1) A and C only
(2) A, B and C
(3) A and B only
(4) B and C only

భారతదేశంలో పేదరికం భావనకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. పేదరికం అధ్యయనం గురించి నియమించిన లకడావాలా కమిటీ నివేదికలో సూచించిన పద్ధతి ఆధారంగా భారత ప్రణాళికా సంఘం 1997 లో భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసింది.

B. ప్రణాళికా సంఘం 1997 లో చేపట్టిన పేదరిక అంచనాల కొరకు 1973-74 ధరలలో గ్రామీణ ప్రాంతాలలో 49.09 రూపాయలను మరియు పట్టణ ప్రాంతాలలో 56.64 రూపాయలను నెలసరి తలసరి వినియోగ వ్యయం అనేది జాతీయ స్థాయిలో దారిద్ర్య రేఖగా చెప్పటం జరిగింది.

C. ప్రణాళికా సంఘం 1997 లో చేపట్టిన పేదరిక అంచనాల కొరకు తలసరి దినసరి అవసరమైన క్యాలరీల ఆహారం గ్రామీణ ప్రాంతాలలో 2,100 క్యాలరీలు మరియు పట్టణ ప్రాంతాలలో 2,400 క్యాలరీలు పేదరిక రేఖగా నిర్వచించటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే
(2) A, B మరియు C
(3) A మరియు B మాత్రమే
(4) B మరియు C మాత్రమే

145. Consider the following relating to income inequalities in India :

**Assertion A :** Inequalities in land ownership is one of the reasons for income inequalities in rural India.

**Reason R :** The presence of inflationary conditions in India also contributed to the existence of income inequalities in India.

Choose the **correct** answer :

(1) **A** is true and **R** is true. But **R** is not the correct explanation for **A**.
(2) **A** is true but **R** is false.
(3) **A** is false but **R** is true.
(4) **A** is true and **R** is true. **R** is the correct explanation for **A**.

భారతదేశంలో ఆదాయ అసమానతలకు సంబంధించి క్రింది వాటిని పరిగణింపుము :

**ప్రతిపాదన A :** భూ యాజమాన్యంలో ఉన్న అసమానతలు గ్రామీణ భారతదేశంలో ఆదాయ అసమానతలకు ఒక కారణం.

**కారణం R :** భారతదేశంలో ఉన్న ద్రవ్యోల్బణ పరిస్థితులు కూడా ఆదాయ అసమానతలు ఉండటానికి దోహదం చేశాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. కాని **A** కు **R** సరైన వివరణ కాదు.
(2) **A** ఒప్పు కాని **R** తప్పు.
(3) **A** తప్పు కాని **R** ఒప్పు.
(4) **A** ఒప్పు మరియు **R** ఒప్పు. **A** కు **R** సరైన వివరణ.

146. Arrange the following acts related to women in India in chronological order on the basis of their enactment :

A. The Dowry Prohibition Act

B. Protection of Women from Domestic Violence Act

C. Prohibition of Child Marriage Act

D. Sexual Harassment of Women at Work-place (Prevention, Prohibition and Redressal) Act

Choose the correct order :

(1) D, C, B, A (2) A, C, D, B (3) C, A, B, D (4) A, B, C, D

భారతదేశ మహిళలకు సంబంధించిన కింది చట్టాలను అవి చట్టాలైన సంవత్సరాల ఆధారంగా కాలక్రమానుసారంగా అమర్చుము :

A. వరకట్న నిషేధ చట్టం

B. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం

C. బాల్య వివాహాల నిషేధ చట్టం

D. మహిళలపై పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం

సరైన క్రమాన్ని ఎంపిక చేయుము :

(1) D, C, B, A (2) A, C, D, B (3) C, A, B, D (4) A, B, C, D

147. The World Bank classification of developing countries is based on which of the following ?

(1) Level of gross national income (GNI) per capita

(2) Level of gross value added (GVA) at market prices

(3) Levels of gross saving and investment in the economy

(4) Level of gross government expenditure

ప్రపంచ బ్యాంకు యొక్క అభివృద్ధి చెందుతున్న దేశాల వర్గీకరణ క్రింది వాటిలో దేనిపై ఆధారపడి ఉంది ?

(1) తలసరి స్థూల జాతీయాదాయ స్థాయి

(2) మార్కెట్ ధరలలో స్థూల విలువ మదింపు స్థాయి

(3) ఆర్థిక వ్యవస్థలో స్థూల పొదుపు మరియు పెట్టుబడి స్థాయిలు

(4) స్థూల ప్రభుత్వ వ్యయ స్థాయి

148. Which of the following statements related to Physical Quality of Life Index (PQLI) are true ?

A. Life expectancy, infant mortality and per capita income have been used to construct PQLI by Morris David Morris.

B. Its score ranges between 1 to 100.

C. Its score of 1 represents the worst performance.

D. Its score of 100 represents the best performance.

Choose the correct answer :

(1) A, B, C and D (2) B, C and D only

(3) B and C only (4) A and D only

భౌతిక మన్నిక జీవన సూచీ (PQLI) కి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఆయు: ప్రమాణం, శిశు మరణాలు మరియు తలసరి ఆదాయాన్ని ఉపయోగించి మోరిస్ డేవిడ్ మోరిస్ ఈ సూచీని రుపొందించాడు.

B. ఈ సూచీ విలువ 1 నుండి 100 వరకు ఉంటుంది.

C. ఈ సూచీ విలువ 1 గా ఉంటే అది చెత్త పనితీరును సూచిస్తుంది.

D. ఈ సూచీ విలువ 100 గా ఉంటే అది అత్యుత్తమ పనితీరును సూచిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B, C మరియు D (2) B , C మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A మరియు D మాత్రమే

149. Which of the following senior citizens related schemes have been implemented by the Ministry of Social Justice and Empowerment, Government of India ?

A. State Action Plan for Senior Citizens (SAPSrC)
B. Rashtriya Vayoshri Yojana (RVY)
C. National Helpline for Senior Citizen (14567) - Elderline
D. Integrated Programme for Able Women Citizens (IPAWC)

Choose the **correct** answer :

(1) C and D only (2) A, B and C only
(3) A, B, C and D (4) A, B and D only

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, వయోవృద్ధులకు సంబంధించిన క్రింది ఏ పథకాలను అమలు చేస్తుంది ?

A. వయోవృద్ధుల కోసం రాష్ట్ర/రాజ్య కార్యాచరణ ప్రణాళిక (SAPSrC)
B. రాష్ట్రీయ వయోశ్రీ యోజన (RVY)
C. వయోవృద్ధులకు జాతీయ హెల్ప్‌లైన్ (14567) – వృద్ధులలైన్ (ఎల్డర్‌లైన్)
D. సమర్థులైన మహిళా పౌరుల కోసం ఏకీకృత కార్యక్రమం (IPAWC)

**సరైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) C మరియు D మాత్రమే (2) A, B మరియు C మాత్రమే
(3) A, B, C మరియు D (4) A, B మరియు D మాత్రమే

150. Match the following schemes for urban poor with their objectives/ aims :

| | **Scheme** | | **Aim/Objective** |
|---|---|---|---|
| A. | Atal Mission for Rejuvenation and Urban Transformation (AMRUT) 2.0 Mission | I. | Enabling urban poor to access gainful self-employment |
| B. | Deendayal Antyodaya Yojana National Urban Livelihoods Mission (DAY-NULM) | II. | To facilitate micro credit to street vendors in urban areas |
| C. | PM Street Vendor's Atma Nirbhar Nidhi (PM SVANidhi) scheme | III. | To make cities water secure |

Choose the **correct** pairs :

(1) A-III, B-I, C-II (2) A-III, B-II, C-I (3) A-II, B-I, C-III (4) A-I, B-III, C-II

పట్టణ పేదలకు సంబంధించిన కింది పథకాలను వాటి లక్ష్యాలు, ఉద్దేశాలతో జతపర్చండి :

| | **పథకం** | | **ఉద్దేశం/లక్ష్యం** |
|---|---|---|---|
| A. | అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫార్మేషన్ (AMRUT) 2.0 మిషన్ | I. | పట్టణ పేదలకు లాభదాయకమైన స్వయం ఉపాధి కల్పన |
| B. | దీన్‌దయాల్ అంత్యోదయ యోజన నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్స్ మిషన్ (DAY-NULM) | II. | పట్టణ ప్రాంతాలలో స్ట్రీట్ వెండర్స్‌కు సూక్ష్మ రుణ సౌకర్యం కల్పించటం |
| C. | ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మ నిర్భర్ నిధి (PM SVANidhi) పథకం | III. | నగరాలకు నీటి భద్రతను కల్పించడం |

**సరైన** జతలను ఎంపిక చేయుము :

(1) A-III, B-I, C-II (2) A-III, B-II, C-I (3) A-II, B-I, C-III (4) A-I, B-III, C-II

-o0o-

313359289